GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# T MEDIA టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : మంగళవారం- డిసెంబర్ 26-2023 పేజీలు : 4








భారతీయ జనతా పార్టీ (బీజేపీ) వరుస విజయాలకు సవాలు విసురుతున్న ప్రతిపక్ష కూటమి ) ని ఎదుర్కొనేందుకు కమలనాథులు సరికొత్త అస్త్రాలకు పదునుపెట్టారు. వరుసగా మూడోసారి గెలుపొంది హ్యాట్రిక్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే విపక్షాలన్నీ కలిసినా సరే తమను చేరుకోలేనంత ఓటుబ్యాంకు సాధించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. అంటే బీజేపీ పోటీ చేసిన ప్రతిచోటా 50 శాతం లేదా ఆపై ఓట్లను కైవసం చేసుకోవాలి. మరి ఇది సాధ్యపడేనా? బీజేపీ వ్యతిరేక ఓట్లన్నింటినీ గంపగుత్తగా కూడగట్టి తమ ఖాతాలో వేసుకోవాలని చూస్తున్న విపక్ష కూటమి వేస్తున్న ఎత్తులను ఈ పైఎత్తు చిత్తు చేస్తుందా? గత ఎన్నికల గణాంకాలు ఏం చెబుతున్నాయి? ఓసారి లోతుగా పరిశీలించి, విశ్లేషిద్దాం.

# విపక్షాలకు చెక్ పెట్టేలా.. మోదీ వ్యూహాలు

## బీజేపీ నయా టార్గెట్

**టి మీడియా, డిసెంబర్ 25,ఢిల్లీ:**

**విపక్షాల 'ఉమ్మడి' అభ్యర్థి వ్యూహం!**

ప్రజాస్వామ్యం అంటే మెజారిటీ అభిప్రాయం అంటాం. మెజారిటీ అంటే 100 మందిలో కనీసం 51 మంది ఒకే అభిప్రాయంతో ఉన్నప్పుడు వారిది మెజారిటీ అభిప్రాయంగా పరిగణిస్తాం. కానీ భారత ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమైన ఎన్నికల్లో గెలుపొందాలంటే అభ్యర్థి మిగతా అందరి కంటే ఎక్కువ ఓట్లు తెచ్చుకుంటే చాలు. ఈ క్రమంలో 50 శాతం ఓట్లు కూడా అవసరం లేదు. పోటీలో ఇద్దరు మాత్రమే ఉన్నప్పుడు గెలుపొందే వ్యక్తికి 50 శాతాన్ని మించి ఓట్లు వస్తాయి తప్ప ఇద్దరి కంటే ఎక్కువ మంది పోటీలో ఉన్నప్పుడు 40 శాతం కంటే తక్కువ ఓట్లతో కూడా సునాయాసంగా గెలుపొందవచ్చు. అంటే మిగతా 60 శాతాన్ని మించిన ఓటర్లు ఆ అభ్యర్థిని కోరుకోకపోయినా సరే.. ఆ అభ్యర్థి గెలుపొందవచ్చు. ఇందుక్కారణం.. ఆ అభ్యర్థిని వ్యతిరేకిస్తున్నవారంతా ఒకవైపు లేకపోవడమే. సరిగ్గా ఇదే పాయింట్‌ను అస్త్రంగా మలచుకోవాలని విపక్ష కూటమి భావిస్తోంది. బలీయమైన శక్తిగా ఎదిగి వరుస విజయాలతో జైత్రయాత్ర కొనసాగిస్తున్న బీజేపీకి బ్రేకులు వేయాలంటే.. బీజేపీని వ్యతిరేకించే ఓట్లన్నింటినీ ఒకచోటకు చేర్చాలని చూస్తోంది. అందులో భాగంగానే విపక్షాలన్నీ కలసికట్టుగా 400కు పైగా స్థానాల్లో బీజేపీపై ఉమ్మడి అభ్యర్థిని బరిలోకి దించాలని చూస్తోంది. భిన్నాభిప్రాయాలు, బేధాభిప్రాయాలకు నిలయమైన విపక్ష కూటమిలో అగ్రనేతల మధ్య సయోధ్య సాధ్యపడినా క్షేత్రస్థాయిలో అది ఎంతవరకు ఫలిస్తుందన్నది ప్రశ్నార్థకమే. అందుకే ఎన్నికల్లో గణితశాస్త్ర సూత్రాలు వర్తించవని, 1ం౯2 అవుతుందన్న గ్యారంటీ ఏమీ ఉండదని చెబుతుంటారు. ఈ విషయం పక్కనపెట్టి.. ఒకవేళ అర్థగణాంకాలు ఫలిస్తాయనే అనుకుందాం.

ఇదే సమయంలో గత పదేళ్లలో భారతీయ జనతా పార్టీ ఎదుగుదలను, ప్రజల్లో పెంచుకుంటున్న ఆదరణను కూడా ఓసారి పరిశీలిద్దాం. 2014 సార్వత్రిక ఎన్నికల్లో 545 స్థానాలున్న లోక్‌సభకు బీజేపీ సొంతంగానే 282 స్థానాల్లో గెలుపొంది, మిత్రపక్షాల అవసరం లేకుండా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల సంఖ్యాబలాన్ని సాధించింది. 2019 ఎన్నికల నాటికి బీజేపీ ఈ సంఖ్యను మరింత పెంచుకుని సొంతంగానే 303 సీట్లు సాధించింది. దేశవ్యాప్తంగా బీజేపీ సాధించిన ఓట్లు సగటున 37.36% కాబట్టి..

మిగతా 4 లో

# లీకులు చేసిందెవరు..?

## రేవంత్ సర్కార్ నిఘా..



**టి మీడియా, డిసెంబర్ 25,హైదరాబాద్** తెలంగాణలో ప్రభుత్వ నిర్ణయాలు ముందే లీకవుతున్నాయా? అసెంబ్లీలో ప్రభుత్వం ఏం చెప్పబోతోంది..? అంతర్గత సమీక్షల్లో ఏం జరుగుతోంది..? ఎలాంటి నిర్ణయాలు తీసుకోబోతున్నారు? అనే విషయాలు ప్రతిపక్షాలకు ముందే చేరుతున్నాయా? అంటే అవుననే అనుమానిస్తోంది ప్రభుత్వం. అందుకే నష్టనివారణ చర్యలు చేపట్టాలని డిసైడ్ అయింది.. ఆస్తులు.. అప్పులు.. గత ప్రభుత్వ నిర్ణయాలపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో ఆసక్తిగా మారింది తెలంగాణ రాజకీయం. అయితే ఈ క్రమంలో కొంతమంది అధికారుల నుండి లీకవుతున్న సమాచారం.. విపక్షాలకు ఆయుధంగా మారుతోంది. అదే సమయంలో ప్రభుత్వాన్ని కూడా ఇబ్బంది పెడుతోంది.

శ్వేతపత్రాలను అసెంబ్లీలో ప్రవేశపెట్టకముందే.. వాటికి విపక్ష సభ్యులు అంశాలవారీగా కౌంటర్ సిద్ధం చేయడంతో ప్రభుత్వం ఈ అనుమానానికి వచ్చినట్టు తెలుస్తోంది. అలాగే శ్వేతపత్రాలను ఎవరితో చేయించారు అన్న సమాచారం కూడా ప్రతిపక్షాలకు చేరడం ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టింది. లీకైన సమాచారం ఆధారంగానే ప్రభుత్వ శ్వేతపత్రానికి..ప్రతిపక్ష సభ్యులు కౌంటర్ సిద్ధం చేసినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. దీంతో ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన.. ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. నివేదికలు, సమీక్షల్లో అంతర్గతంగా చర్చించిన అంశాలు బయటకు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హెచ్చరించినట్టు తెలుస్తోంది. అదే అంశాన్ని అన్ని ప్రభుత్వ శాఖల హెచ్‌వోడీలకు స్పష్టం చేసినట్లు సమాచారం. గత ప్రభుత్వంతో సన్నిహితంగా పనిచేసిన సిబ్బందిపై కూడా నిఘా పెట్టాలని ఆదేశాలు జారీ చేశారని తెలుస్తోంది. ఈ నెల 7న తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అదేరోజు తొలి మంత్రివర్గ సమావేశం జరిగింది. ఆ కేబినెట్ మీటింగ్‌లో సీఎం ఏం మాట్లాడారు? మంత్రులు ఏం చెప్పారు అనే మొత్తం సమాచారం బయటకు వచ్చినట్టు తెలుస్తోంది. కేబినెట్ భేటీ తర్వాత ధరణితో పాటు డ్రగ్స్‌పై సమీక్షల్లో కూడా ఏం జరిగిందనే వివరాలు కూడా లీకయినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. దీంతో పాటు మంత్రుల కదలికలు, అంతర్గత సమీక్షల్లో ఏం జరుగుతోందనే విషయాలు కూడా.. ముందస్తుగానే బయటకు వస్తున్నాయని నిఘా వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఆ సమాచారాన్ని ఎవరు లీక్ చేస్తున్నారో ప్రభుత్వం ఆరా తీస్తోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మంత్రులు, ఎమ్మెల్యేలకు పీఏ, పీఎస్, అడిషనల్ పీఎస్, పీఆర్‌ఓలుగా పనిచేసిన వారిని తొలగించాలని కొత్త ప్రభుత్వం భావిస్తోంది. మరి ఇప్పటికైనా లీకులు ఆగుతాయో లేక కొనసాగుతాయో చూడాలి.

# లోక్‌సభ క్లీన్‌స్వీప్ టార్గెట్‌గా బీఆర్ఎస్ అడుగులు

**రంగంలోకి కేసీఆర్**

**ఢిల్లీలోఉన్న ఎంపీలు హైదరాబాద్‌కు**

**టీ మీడియా, డిసెంబర్ 25, హైదరాబాద్ :** కనీసం రెండు మూడు వారాల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాల్సిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. లోక్‌సభ ఎన్నికలపై సీరియస్ ఫోకస్ పెట్టారు. ఎన్నికలకు ఏమంత సమయం లేదని కేసీఆర్‌కు తెలుసు. మూడు రాష్ట్రాల్లో గెలిచిన బీజేపీ.. ఈసారి కాస్త ముందుగానే ఎన్నికలకు వెళ్తుందన్న సంకేతాలతో గులాబీ బాస్ అలర్టయ్యారు. అందుకే, ఢిల్లీలో ఉన్న 16 మంది బీఆర్ఎస్ ఎంపీలను ఉన్నఫళంగా హైదరాబాద్‌కు పిలిపించారు. ఒకరి తరువాత ఒకరితో పర్సనల్‌గా మాట్లాడుతున్నారు. పోగొట్టుకున్న విజయాన్ని తిరిగి దక్కించుకోడానికి ఇప్పుడున్న ఏకైక అవకాశం లోక్‌సభ ఎన్నికలు మాత్రమే. పైగా గెలుపు తాలూకు సౌండ్ ఐదేళ్ల పాటు రీసౌండ్ వచ్చేలా ఉండాలన్నది గులాబీ బాస్ ప్లాన్. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే ప్రధాన ప్రత్యర్థిగా ఎక్స్‌పోజ్ చేశారు కేసీఆర్. కాని, పార్లమెంట్ ఎన్నికల్లో త్రిముఖ పోటీ తప్పదు. బీజేపీ కూడా ఫోర్స్‌గా అటాక్ చేస్తుంది. ఈసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని ఫేస్ చేయాలి. పైగా పార్టీ పేరును బీఆర్ఎస్‌గా మార్చిన తరువాత జరుగుతున్న మొట్టమొదటి పార్లమెంట్ ఎన్నికలు. ఢిల్లీలో బీఆర్ఎస్ పేరు గట్టిగా వినిపించాలంటే.. తెలంగాణ గల్లీల్లో గట్టిగా కొట్లాడాల్సిందే. అందుకే, వ్యూహప్రతివ్యూహాలు రచిస్తున్నారు. ఇప్పటికే, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీపై దాడి మొదలుపెట్టారు. రెండు వారాలైనా కాకముందే.. అటాకింగ్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. పథకాల అమలు ఇంకెప్పుడని ఇరుకునపెట్టే వ్యూహంతో వెళ్తున్నారు. ఇటు పథకాలను అమలుచేస్తూ పాలన కొనసాగించడమా, లేక పార్లమెంట్ ఎన్నికలపై ఫోకస్ పెట్టడమా అనే సందిగ్ధంలోకి కాంగ్రెస్ పార్టీని తీసుకెళ్లేలా అసెంబ్లీ వేదికగా పావులు కదుపుతున్నారు. ఆల్రెడీ ఆ ప్రక్రియ జరుగుతోంది కూడా. ప్రధాని పీఠంపై ఎవరు కూర్చోవాలనే అంశమే ప్రధానంగా పార్లమెంట్ ఎన్నికలు జరుగుతాయి. అయితే, తెలంగాణలో మాత్రం పరిస్థితి వేరేలా ఉంటుంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ తోపాటు బీజేపీ కూడా గట్టిపోటీనిస్తుంది. దీంతో తెలంగాణలో త్రిముఖ పోటీ ఉండనుంది. అయితే, కాంగ్రెస్-బీజేపీకి చెక్‌పెడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కే ఎందుకు ఓటు వేయాలో గట్టిగా చెప్పాల్సి ఉంటుంది. అందుకు అనుగుణంగానే గులాబీ బాస్ ప్రత్యేక ప్లాన్‌తో రాబోతున్నట్టు చెబుతున్నారు. దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ క్రియాశీలకంగా ఉంటుందని ఏనాడో చెప్పారు కేసీఆర్. ఇప్పటికే మహారాష్ట్రలోని నాందెడ్, నాగ్‌పూర్, సోలాపూర్ ప్రాంతాల్లో కమిటీలు వేశారు. మరి ఆయా రాష్ట్రాల్లో పోటీ చేస్తారా, సమీకరణాలను మారుస్తారా అనేది బీఆర్ఎస్ అధినేతే రివీల్ చేయాల్సి ఉంటుంది.




# కార్మికులకు రూ.20 లక్షల వడ్డీలేని రుణాన్ని అమలు



**క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొంగులేటి**

**టి మీడియా, డిసెంబర్ 25,భద్రాద్రి కొత్తగూడెం:**

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రిస్మస్ సోదరులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఇల్లందు సింగరేణి జెకే ఓపెన్ కాస్ట్ కార్యాలయం వద్ద ఐఎన్టీయూసీ విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించిన పిట్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కోరం కనకయ్యను అధిక మెజార్టీతో గెలిపించిన ఓటర్లకి అభినందనలు తెలిపారు. సింగరేణి ప్రాంతంలో ఉన్న కార్మిక సోదరులందరూ ఐఎన్‌టియుసిని ఆదరించాలని కోరారు.కార్మికుల గుండెల్లో కాంగ్రెస్ పార్టీ ఉందని, వారి గుండెల్లో ఇందిరమ్మ రాజ్యం ఉందని, అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించారని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. సింగరేణిలో టీబీజీకేఎస్ మాయమాటలు చెప్పి రెండు పర్యాయాలు గెలిచిందని, బీఆర్ఎస్ పార్టీలో ఉండి మోసపోయి గోసపడి ఈరోజు విముక్తి అయ్యారన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల కోసం కృషి చేస్తానన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో 15 వేల మంది ఉద్యోగాల తగ్గింపు జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలను చేపట్టే కార్యక్రమం ప్రారంభించిందని చెప్పారు..జేకేఓసి ఎక్స్‌టెన్షన్ చేస్తామని, కార్మికులకు రూ. 20 లక్షల వడ్డీలేని రుణాన్ని అమలు చేస్తామని, ఇన్‌కంటాక్స్ మినహాయింపు కార్యక్రమాన్ని మన ప్రభుత్వం తీసుకోబోతుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో కారుణ్య నియామకాలు న్యాయంగా జరగలేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో కారుణ్య నియామకాల కోసం ఉద్యోగానికి రూ. నాలుగు లక్షలు చేతులు మారాయని, కారుణ్య నియామకాల కోసం ఖర్చు పెట్టుకుండా ఇప్పించే బాధ్యత తనదని మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు..

# లోక్‌సభ ఎన్నికలకు సమాయత్తం కావాలి

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**టీ మీడియా, డిసెంబర్ 25, హైదరాబాద్ :**



లోక్‌సభ ఎన్నికలకు సమాయత్తం కావాలని, అసెంబ్లీల వారీగా భేటీలు ఏర్పాటు చేసుకోవాలని పార్టీ నేతలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశించారు. చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గ నేతలతో సోమవారం కేటీఆర్ సమావేశమయ్యారు. జనవరి 26వ తేదీలోగా సమావేశాలు పూర్తి చేసుకోవాలని కేటీఆర్ సూచించారు. అసెంబ్లీ ఎన్నికల ఓటమితో కుంగిపోవద్దని, పరాజయం చెందిన బీఆర్ఎస్ అభ్యర్థులే నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లని, వారు ఆయా నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించాలని కేటీఆర్ స్పష్టం చేశారుసమీక్ష అనంతరం చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. తనను చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయమని కేటీఆర్ చెప్పారు. గెలుపే లక్ష్యంగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలి. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిన స్థానాలపై ప్రత్యేక దృష్టి పెడుతాం అని రంజిత్ రెడ్డి పేర్కొన్నారు.

# 4 వేల మార్క్‌ను దాటిన యాక్టివ్ కేసులు..

**టీ మీడియా, డిసెంబర్ 25, న్యూఢిల్లీ :**

భారత్‌లో కొవిడ్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 4 వేల మార్క్‌ను దాటినట్లు కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆదివారం ఉదయం 8 గంటల నుండి సోమవారం ఉదయం 8 గంటల వరకు 24 గంటల వ్యవధిలో 312 కొత్త కేసులు వెలుగు చూసినట్లు పేర్కొంది. యాక్టివ్ కేసుల సంఖ్య 3,742 నుంచి 4,054కు పెరిగింది.కేరళలో అత్యధికంగా 128 కేసులు నమోదు కగా, ఒకరు మరణించినట్లు అధికారులు తెలిపారు. దీంతో కొవిడ్ కారణంగా మరణించిన వారి సంఖ్య 5,33,033కి చేరింది. మహారాష్ట్రలోని థానేలోనూ 5 కరోనా కొత్త వేరియంట్ జేఎన్.1 కేసులు నమోదయ్యాయి. నవంబర్ 30 నుంచి 20 నమూనాలను పరీక్షించగా థానే నగరంలో ఐదు జెఎన్1 వేరియంట్ కేసులు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం నగరంలో క్రియాశీల కేసుల సంఖ్య 28కి పెరిగింది.మొత్తం కేసుల్లో యాక్టివ్ కేసుల సంఖ్య 0.01 శాతం మాత్రమేనని కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. అదేవిధంగా రికవరీ రేటు 98.81 శాతం, మరణాలు 1.18 శాతంగా ఉన్నాయని తెలిపింది. 24 గంటల్లో 315 మంది కొవిడ్ నుంచి కోలుకున్నారు. దీంతో మొత్తం కోలుకున్న వారి సంఖ్య 4.44 కోట్లకు చేరుకుంది.

# సన్‌బర్న్ ఈవెంట్ వివాదం..

**బుక్ మై షోపై చీటింగ్ కేసు నమోదు**

**టీ మీడియా, డిసెంబర్ 25, హైదరాబాద్ :** న్యూఇయర్ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన సన్‌బర్న్ ఈవెంట్‌పై దుమారం చెలరేగుతోంది. ఎలాంటి పర్మిషన్ ఇవ్వకపోయినా కూడా ఈ ఈవెంట్‌కు సంబంధించిన టికెట్లను విక్రయించినందుకు గానూ బుక్ మై షోపై మాదాపూర్ పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. బుక్ మై షోతో పాటు సన్‌బర్న్ షో నిర్వాహకులపై కూడా కేసు నమోదు చేశారు.అనుమతులు ఇవ్వకపోయినా సన్‌బర్న్ ఈవెంట్‌కు సంబంధించిన టికెట్లను బుక్‌మైషోలో విక్రయించడం పట్ల సీఎరేవంత్ రెడ్డి నిన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో షో నిర్వాహకులు, బుక్ మై షో ప్రతినిధులను పిలుచుకుని పోలీసఉన్నతాధికారులు మందలించారు. ఈ క్రమంలోనే వారిపై కేసులు నమోదు చేశారు. కాగా, నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించే ఈవెంట్లకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాల్సిందేనని సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి తెలిపారు. అనుమతి తీసుకున్న తర్వాతే టికెట్లు విక్రయించాలని స్పష్టం చేశారు. సన్ బర్న్ ఈవెంట్‌పై కూడా సీపీ అవినాశ్ మహంతి స్పందించారు. ఇది ఇతర నగరాల్లో జరిగే సన్‌బర్న్ లాంటి వేడుక కాదని.. అందుకే అనుమతి నిరాకరించామని తెలిపారు.





# కల్లు వ్యాపారులతో కలిసి ఎక్సైజ్ దందా..

**నార్కోటిక్స్ అదుపులోకానిస్టేబుల్**

**టీ మీడియా, డిసెంబర్ 25, కామారెడ్డి :**జిల్లాలో ఎక్సైజ్ సిబ్బంది కల్తీ కల్లు తయారీ వ్యాపారులతో కలిసి నిర్వహిస్తున్న నిషేధిత ఆల్ఫా జోలం దందాను హైదరాబాద్ కు చెందిన నార్కోటిక్స్ డిపార్ట్‌మెంట్ అధికారులు భగ్నం చేశారు. రెండు రోజుల క్రితం కామారెడ్డి ఎక్సైజ్

మిగతా 4 లో

# మేడారంకు పోటెత్తిన భక్తజనం..

## ఆదివారం ఒక్క రోజేరెండు లక్షల మంది

- ఏపీ, తెలంగాణ, ఛత్తీస్‌గడ్, మహారాష్ట్ర నుంచి

**టీ మీడియా, డిసెంబర్ 25, ములుగుబ్యూరో :**
2024 మేడారం మహాజాతరకు ఇంకా రెండు నెలల సమయం ఉంది. ఫిబ్రవరి 21 నుంచి 24వ తేదీ వరకు మహాజాతర తేదీలను ఖరారు చేశారు. కానీ భక్తజనం మాత్రం ముందే లక్షలాదిగా మేడారంకు తరలి వస్తున్నారు. మూడు రోజులు వరుసగా సెలవుదినాలు రావడంతో లక్షల సంఖ్యలో భక్తులు మేడారంకు క్యూ కట్టారు. సమ్మక్క-సారక్క దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నిన్న ఆదివారం ఒక్కరోజే సుమారు రెండు లక్షల మంది భక్తులు మేడారం సమ్మక్క సారక్క దేవతలను దర్శించుకున్నారు. ఏపీ, తెలంగాణ, ఛత్తీస్‌గడ్, మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు తరలివచ్చి సమ్మక్క-సారక్క దేవతలు దర్శించుకుంటున్నారు. సమ్మక్క-సారక్క దేవతలకు ప్రీతికరమైన నిలువెత్తు బెల్లం మొక్కులు సమర్పిస్తున్నారు. రోజుకు లక్షకు పైగానే భక్తులు సమ్మక్క సారక్క దేవతలు దర్శించుకోవడం చర్చగా మారింది. జాతరకి ఇంకా రెండు నెలల సమయం ఉన్నప్పటికీ భక్తులు ఇంత పెద్ద సంఖ్యలో ముందే ఎందుకు తరలివస్తున్నారని



చర్చ జరుగుతుంది. అయితే జాతర సమయం వరకు మళ్లీ కరోనా కేసులు పెరిగిపోతే రావడం ఇబ్బందికరంగా ఉంటుందని అందుకే ముందస్తుగా వచ్చి సమ్మక్క సారక్క దేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్నామని కొందరు స్థానికులు అంటున్నారు. మరికొందరు స్థానికులు మాత్రం జాతర సమయంలో లక్షలాది మంది భక్తులతో కిక్కిరిసిపోయి ఉంటుంది. జాతర సమయంలో తోపులాటలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి కుటుంబ సమేతంగా ఆ సమయంలో దర్శనం చేసుకోవడం ఇబ్బందికరంగా ఉంటుందని అందుకే ముందే వచ్చి కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకుంటున్నామని అంటున్నారు. సమ్మక్క సారక్క దేవతలకు ప్రీతికరమైన బెల్లం మొక్కులు సమర్పించడంతో పాటు కోళ్లు, మేకలను మొక్కులు చెల్లించుకుంటున్నారుఅయితే జాతరకు ముందుగానే భక్తుల తాకిడి విపరీతంగా పెరిగిపోవడంతో అధికార యంత్రాంగం కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. జాతరకు వచ్చే నాలుగు ప్రధాన రహదారులలో ప్రత్యేకంగా పార్కింగ్‌కు కూడా ఏర్పాటు చేశారు. స్థానిక మంత్రి సీతక్క కూడా ఈ రోజు మేడారంలో పర్యటించారు. జాతర అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. నార్లాపూర్ నుండి వచ్చే రహదారి మొత్తం పాడైపోవడంతో వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అక్కడి నుంచి నేరుగా చిలకలగుట్ట వైపు వెళ్లిన సీతక్క ఆ మార్గంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. పనుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సహించే ప్రసక్తి లేదని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతరను అన్ని శాఖలు సమన్వయంతో సక్సెస్ చేయాలని సూచించారు.

## సొంత గ్రామంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా, డిసెంబర్ 25, వనపర్తి బ్యూరో :**



పెద్దమందడి మండలంలోని తన సొంత గ్రామం మంగంపల్లిలో వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘా రెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. తమ వ్యవసాయ క్షేత్రంలోని దర్గా వద్ద ప్రత్యేక పూజలు చేసి గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన స్వర్గస్తులైన తల్లిదండ్రులకు తన సోదరులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉండే ప్రతి ఒక్కరు కలిసి మెలిసి ఉండాలని రాజకీయలను వ్యక్తిగతంగా తీసుకోకుండా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ పెద్దలు పార్టీ శ్రేణి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సివిల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

**టీ మీడియా, డిసెంబర్ 25, పెద్దపల్లి :**



భారతదేశ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి పార్టీ శ్రేణులు స్థానిక సివిల్ ఆసుపత్రిలో సోమవారం అటల్ బిహారీ వాజ్పేయి 99వ జన్మదినం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు వేల్పుల రాజన్న పటేల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు మహేష్ కుమార్ రెడ్డి, రమేష్,శ్రవణ్,జగదీష్, వెంకటేష్, ఆంజనేయులు, లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## లెప్రసీ కాలాని వాసులకు రగ్గుల పంపిణీ

- సేవ గుణం గొప్పది
- కె కె చారి కాలనీ అధ్యక్షులు

**టీ మీడియా, డిసెంబర్ 25, జవహర్ నగర్ :**



మున్సిపల్ కార్పొరేషన్ లో న్యూయో లైఫ్ సంస్థ ద్వారా పేద ప్రజలకు శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనీ అధ్యక్షుడు కె కె చారి అధ్యక్షతన రగ్గుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ మెంబర్స్ మన్నే జ్యోతి మాట్లాడుతూ చాలా సంత్సరాలుగా న్యూయో లైఫ్ సంస్థ స్వచంధ సేవ కార్యక్రమాలు జరుగుతున్నాయని, దానిలో భాగంగానే ఈ రోజు లెప్రసీ కాలనీ వాసులకు చలికాలంలో చలికి వారు ఇబ్బందులు పడుతారునే ఆలోచనతో రగ్గుల పంపిణీ చేస్తున్నామని, బట్టలు, రేషన్ కు సంబంధించినవి కావాలన్నా తమను సంప్రదించవచ్చని ఫౌండేషన్ మెంబర్ జ్యోతి అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన శ్రీ లక్ష్మీ నరసింహా కాలనీ అధ్యక్షుడు కెకె చారికి, కమిటీ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. అదే విధంగా కాలనీ అధ్యక్షుడు కెకె చారి న్యూయో లైఫ్ సంస్థ ద్వారా పేద ప్రజలకు సేవలు అందిస్తున్న%శీ%దుకు వారికీ ధన్యవాదములు తెలిపారు. పేద ప్రజలకు సేవలు అందిం చడం గొప్ప గుణ మన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనీ సభ్యులు మంద లక్ష్మీ నారాయణ, శంకర్, బ్రహ్మం, నరేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే... అన్నింటా విజయమే

- కరాటే మాస్టర్ రవి

**టీ మీడియా, డిసెంబర్ 25, జవహర్ నగర్ :**



ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే అన్నింటా విజయాలే సాధిస్తారని, కరాటే మానసిక, శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడుతుందని కరాటే మాస్టర్ రవి అన్నారు. సోమవారం సంగారెడ్డిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో జవహర్ నగర్ కార్పొరేషన్కు చెందిన కళాశాల విద్యార్థిని కె. హరితయాదవ్ పాల్గొని తృతీయస్థానం సాధించి బ్రౌన్ మెడలు సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా మాస్టర్ రవి మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలని సూచించారు. రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పాల్గొని గెలుపొందినందుకు జవహర్ నగర వాసులు కె. హరితయాదవ్కు అభినందనలు తెలిపారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**టీ మీడియా, డిసెంబర్ 25, పెద్దపల్లి:**



పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమ దాతలు అల్లంకి వజ్రమ్మ రెండో వర్ధంతి సందర్భంగా వారి కుమారులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మిత్రబృందం మరియు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక హాయం చేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా, డిసెంబర్ 25, రేవల్లి :**



మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి. మండలంలోని చెన్నారం గ్రామంలోని మృతుల వివరాలు ఇలా గాజుల బాబు (68), వడ్ల జంగయ్య (70), అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మరణించారు. అదేవిధంగా గత వారంలో కురువ చిన్న బిరయ్య (50), ఆరోగ్యం బాగలేక మరణించాడు. ఇట్టి విషయాన్ని మండల ఇంచార్జ్ మంద సత్యశీలా రెడ్డి కి తెలుపగా వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు తక్షణ సహాయం కింద ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సి భాస్కర్ రెడ్డి, బంకల కూర్మయ్య, బంకల వెంకటయ్య, పెద్ద బిరయ్య, జంగం రాములు, కోడిగంటి రాంచందర్, బైండ్ల నాగయ్య, బి. శాంతయ్య, మోహిని దిన్, ఎంపీటీసీ వల్లమ్మ శాంతయ్య, కాంగ్రెసు పార్టీ గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రేమ,కరుణ, అహింసలకు ప్రతిరూపం యేసుప్రభు

- నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి

**టీ మీడియా, డిసెంబర్ 25, వనపర్తి బ్యూరో :**
క్రిస్మస్ సందర్భంగా బి.అర్.ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమం ఫాస్టర్ స్టీవెన్ ప్రకాశ్, పరంజ్యోతి ప్రార్ధనలు నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజములో హింస, దోపిడీ, నియంతృత్వం పెరిగిపోయి ప్రజలు నాన ఇబ్బందులు పడుతున్న వేళ రోమన్ సామ్రాజ్యంలో బెత్లెహెం గ్రామములో యేసు జన్మించి నియంతృత్వన్నికి చరమగీతం పలికినారు అని అన్నారు. ప్రజల కష్టాలు తొలగించడానికి స్వయంగా తాను ముళ్లకిరిటాలు, కొరడా దెబ్బలు తిని శిలు మోసి వ్యక్తిగత హింస అనుభవించి ప్రజలను కష్టాల నుండి కాపాడినాడు. నియంతృత్వం నశించి ప్రజా పాలన తెచ్చిన యేసు జన్మదినాన్ని ప్రపంచంఅంతా క్రిస్మస్ పండుగను జరుపుకుంతున్నారని అన్నారు. ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లోక్ నాథ్ రెడ్డి,బి.లక్ష్మయ్య, కృష్ణ నాయక్, రఘుపతిరెడ్డి, జి.రాములు యాదవ్,పి.రమేష్ గౌడ్,మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,పురుషోత్తం రెడ్డి,కురుమూర్తి యాదవ్, కోళ్ల.వెంకటేష్, చెన్నరాములు, తిరుమల .మహేష్, జోగు. శాంతాన్న, ఆవుల.రమేష్,బండారు.కృష్ణ,ప్రేమ్ నాథ్ రెడ్డి, గోనురు, యాదగిరి, మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్,సర్పంచ్ వెంకట రమణ తిరుమల్, రహీమ్,నాగమ్మ, జేమీల్, గంధం.విజయ్,గులాం ఖాదర్ ఖాన్, చిట్యాల.రాము, డ్యా నియల్, జోహెబు, రాజోలి.నిరంజన్,కడెం. శేకర్, ఆరిఫ్,తదితరులు పాల్గొన్నారు.

## మనుషుల మధ్య ద్వేషాన్ని నింపిన మనుస్మృతి

- రాజ్యాంగ రక్షణతోనే మనుస్మృతి భావాలను ప్రతిఘటించాలి
- కల్లెపల్లి అశోక్ కేవీపి ఎస్ జిల్లా కార్యదర్శి, జిల్లాల ప్రశాంత్

**టీ మీడియా,డిసెంబర్ 25, పెద్దపల్లి:**



ఆర్ఎస్ఎస్ రిమోట్ కంట్రోల్ తో పనిచేస్తున్న కేంద్ర బీజేపీ సర్కార్ రాజ్యాంగం రద్దుకు చేస్తున్న కుట్రలను తిప్పికొడుతూ మనుషుల మధ్య ద్వేషాన్ని నింపి అనైక్యతను సృష్టించిన మనుస్మృతిని భావాలను ప్రతిఘటించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి అశోక్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అంబెడ్కర్ విగ్రహం ముందు KVPS, SFI, AISF ఆధ్వర్యంలో "మనుస్మృతి దహన దివాస్ "కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమానవీయ మనుస్మృతి గ్రంథాన్ని దహనం చేశారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా భారత దేశంలో సామాజిక అసమానతలను సృష్టించి, వివక్షతలకు మను అధర్మ శాస్త్రమే మూలమన్నారు ఆశాస్త్రీయమైన అమానవీయమైన మనుధర్మ శాస్త్రాన్ని నిషేధించాలన్నారు , ఈ దేశం లో నూటికి 90శాతం మందికి చదువు, సంపదలు దూరం చేసి కేవలం10శాతం మందికోసం మెజార్టీ ప్రజలను బానిసలుగా మార్చిందన్నారు. మనువాదాన్ని ఈ దేశ మట్టిలోనే పాతరేయాలని పిలుపునిస్తూ 1927 డిసెంబర్ 25న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మను ధర్మ శాస్త్రాన్ని మహారాష్ట్రలోని మహాద్ పట్టణం, చౌదార్ చెరువు మంచినీళ్ల,పోరాటం ప్రారంభిస్తూ,రాయగడ్ జిల్లాలో వేలాది మందితో కలిసి దగ్ధం చేశారన్నారు. అదే సందర్భాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా మనుధర్మ శాస్త్రానికి ప్రజలు నిప్పు పెడతారని చెప్పారు. అసంబద్ధమైన,అనాగరికమైన ఆలోచనల ద్వారా వేల సంవత్సరాలుగా మనుషుల మధ్య సామాజిక అంతరాలు సృష్టించింది మనుస్మృతేనన్నారు భారతదేశంలో మెజార్టీ ప్రజలకు సహజ సిద్ధమైన ప్రకృతి వనరులను దూరం చేయడానికి దుర్మార్గమైన కర్మ సిద్ధాంతాన్ని నమ్మించడానికి ప్రపంచంలో మరెక్కడలేని విధంగా ఈ దుర్మార్గపు సిద్ధాంతం మన దేశంలో బ్రాహ్మణీయ మనువాద శక్తులు అమలు చేస్తున్నాయన్నారు. దాని దుష్ఫలితాలు నేటికీ అనేక అసమానతలకు మూలాలుగా కొనసాగుతున్నాయన్నారు. సకల సంపదలను మెజార్టీ ప్రజలకు నిషేధించిన మనుస్మృతి భావాలను తుదముట్టించకపోతే ఈ దేశ ప్రజలు వేల ఏండ్లుగా అనుభవిస్తున్న అన్ని రకాల వివక్షతలు అసమానతలు దోపిడీ వంశపారంపర్యంగా కొనసాగి కొందరు కోటీశ్వర్లుగా, కోట్లాది మంది బికార్లుగా, శాశ్వతంగా నిలబెడే ప్రమాదం ఉందన్నారు. మనుధర్మశాస్త్రం భారతీయ సమాజాన్ని గతంలోను, ఇప్పుడు విస్తృతంగా ప్రభావితం చేస్తుంధన్నారు. బ్రాహ్మణ ఆధిపత్యాన్ని కాపాడటానికి, దోపిడివ్యవస్థ రక్షణకై పుట్టిందే మనువాదం అన్నారు. చట్టం ముందు అందరూ సమానులేనన్న భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి మనస్మూర్తిని ఈ దేశంలో తిరిగి ప్రవేశపెట్టడానికి బిజెపి ఆర్ఎస్ఎస్ లు కుట్రలు కుతంత్రాలు చేస్తున్నాయని మనస్మూర్తి భావజాలాన్ని మట్టిలో పాతదేసి రాజ్యాంగాన్ని ఎత్తిపట్టడానికి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాజ్యాంగ రక్షకులంతా ఏకమై బిజెపి మనువాద విధానాలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో %ఖపూా% జిల్లా అధ్యక్షుడు మోదుంపల్లి శ్రవణ్, సిపెల్లిరవీందర్,కొమురయ్య,ఆర్నకొండ సాయిరాం, రామ్ చరణ్,తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి హామీ

**టీ మీడియా, డిసెంబర్ 25, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జిల్లాలోని ఆయా మండలాలకు, గ్రామాలకు సంబంధించి జరగాల్సిన అభివృద్ధి పనుల గురించి జూమ్ వీడియో కాల్, ఫోన్ ఇన్ కార్యక్రమంలో నేరుగా మాట్లాడటం జరిగింది . మార్పు అనే కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లాలోని మండలాలు గ్రామాల్లో ఉన్న సమస్యల అభివృద్ధి పనులను గురించి జూమ్ ద్వారా వీడియో కాల్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో భాగంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తో జిల్లాకు సంబంధించిన ఆయా మండలాల్లో,గ్రామాల్లో నెలకొన్న సమస్యల గురించి ప్రజలు వారికి విన్నవించుకున్నారు. ఖిల్లా ఘనపురం ప్రాంతంలో గంజాయి ప్రభావం ఎక్కువగా ఉందని దీనివల్ల యువత ఎంతో నష్టపోతుందని వారు తెలిపారు. భూ ఆక్రమణలు కూడా చోటు చేసుకున్నాయని వాటిని అరికట్టాలని కోరారు.. పెబ్బేర్ శ్రీరంగాపూర్ మండలాల్లో రోడ్లకు సంబంధించిన నిర్మాణాలు జరపాలని బస్సుల సౌకర్యం కూడా ఆయా గ్రామాలకు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, పిహెచ్చి లో సైతం సిబ్బంది నియామకాలు చేపట్టాలని వారు ఎమ్మెల్యేని కోరారు. పెబ్బేర్, శ్రీరంగాపూర్లలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం మరమ్మతులు చేపట్టాలని కోరారు .రేవల్లి, గోపాల్పేట్ పెద్దమందడి మండలాల్లోని ఆయా గ్రామాల్లో సైతం రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని, పెద్ద మందడి లో ఎస్బిఐ బ్యాంక్ ఎటిఎంలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఇక్కడ పిహెచ్చి ను ఊరు అవతల ఏర్పాటు చేయడం వల్ల అక్కడి ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని దీనిపై దృష్టి సారించాలని కోరారు. అంతే కాకుండా మినీ అంబులెన్స్ కూడా ఏర్పాటు చేయాలని కోరారు .ప్రభుత్వం తప్పకుండా ఆయా మండలాల్లో గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తీరుస్తుందని త్వరలోనే సమస్యల పరిష్కరిస్తామని ఎమ్మెల్యే మెగా రెడ్డి గారు వారికి హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వ రోడ్లు వైద్యంపై ప్రత్యేకంగా ప్రత్యేకంగా దృష్టి సారిస్తాయని గంజాయిని పూర్తిగా నిర్మూలిస్తామని దీనిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా సిఐ, ఎస్పీ లను ఆదేశిస్తామని వారు అన్నారు. భూ కబ్జాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కచ్చితంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే మేఘా రెడ్డి హామీ ఇచ్చారు.

## కేక్ కట్ చేసి నిరసన తెలుపుతున్న కార్మికులు

**టీ మీడియా, డిసెంబర్ 25, చింతూరు :**



రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని నేటితో 14వ రోజు సమ్మె శిబిరంలో కేక్ కట్ చేసి నిరసన వ్యక్తం చేస్తున్న కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ పాలుగోని ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పి వెంకట్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలని నేటితో 14వ రోజు సమ్మె కొనసాగుతున్న కూడా ప్రభుత్వం అంగన్వాడీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేసే దాంట్లో చాలా మొండిగా వ్యవహారం చేస్తుంది. రేపటి నుండి మున్సిపాలిటీ కార్మికులు సమ్మెలోకి వెళ్తున్నారు అప్పుడు కూడా సచివాలయం సిబ్బందితో అలానే వాలంటరీ వాళ్ళతో మునిసిపాలిటీ డ్రైనేజీలు క్లీన్ చేయిస్తారా అని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. వివిధ రంగాల వారు సమ్మె బాటలో పడుతున్నారు ప్రభుత్వానికి సరైన గుణపాఠం తెలుపుతారని అన్నారు. క్రిస్టమస్ పండగ రోజు కూడా అంగన్వాడీ కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలని గొంతెత్తి ప్రభుత్వానికి అంగన్వాడి కార్మికులందరూ కేక్ కట్ చేసి నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ సీటీయూ చింతూరు మండల కార్యదర్శి పొడియం లక్ష్మణ్ అంగన్వాడీ కార్మికులు వెంకటరమణ. జయ. చిట్టమ్మ. కిట్టమ్మ. సత్యవతి. దుర్గ. విజయ. నూకరత్నం. లక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

## గోశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, డిసెంబర్ 25, వనపర్తి బ్యూరో :**



పెద్దమందడి మండలం అల్వాల్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ జగద్గురు వీరబ్రహ్మేంద్రస్వామి గోషాలను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సోమవారం ప్రారంభించారు. అల్వాల గ్రామానికి చెందిన గో సేవకుడు రాములు తన సొంత స్థలంలో ఈ గోశాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోశాల వద్ద ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అతి పవిత్రమైన గోమాత సేవ ను ప్రతి ఒక్కరు చేసుకోవాలని గోమాత సేవ చేసిన ప్రతి వ్యక్తికి మంచి జరుగుతుందని ఈ సందర్భంగా గోశాలను ఏర్పాటు చేసిన రాములను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సువర్ణ జగన్మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, వెల్కమ్ సర్పంచ్ శ్రీ నివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి రామకృష్ణారెడ్డి, రాజమహేందర్ రెడ్డి, మణిగిల్ల గ్రామ సర్పంచ్ సరితా తిరుపతిరెడ్డి గ్రామస్తులు పెద్దలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిపిఎం సానుభూతిపరుడు నున్నా రమణ మృతి

**టీ మీడియా, డిసెంబర్ 25,ఖమ్మం:**



సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సోదరుడు, సిపిఎం సానుభూతిపరుడు నున్నా రమణ (56) సోమవారం గుండెపోటుతో ఖమ్మంలో ఆయన స్వగృహంలో మృతి చెందారు. గతంలో వామపక్ష విద్యార్థి ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు .అంతేకాకుండా జిల్లా, రాష్ట్రస్థాయిలో కబాడీ పోటీల్లో పాల్గొన్నారు. ఆయనకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన అంత్యక్రియలు ఈనెల 27వ తేదీన ఖమ్మంలో నిర్వహించనున్నారు. ఆయన భౌతిక గాయాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు, సిఐటియు అల్ ఇండియా కోశాధికారి ఎం సాయిబాబు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర నాయకులు రాయల్ చంద్రశేఖర్ , సి ఐ.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణ వెంకటేశ్వరరావు ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, బండి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎర్రా శ్రీనివాసరావు, దొంగల తిరుపతిరావు,ప్రకాష్, ప్రముఖ వైద్యులు డాక్టర్ భారవి, డాక్టర్ జి .వెంకటేష్ తదితరులు నివాళులు అర్పించారు.

## గుడిలో దొంగతనం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

- రంగంలోకి దిగిన క్లూస్ టీం
- ఎస్సై ఓబుల్ కృష్ణ రెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 25, చిన్నంబావి :**



చిన్నంబావి మండల పరిధి లోని దగడపల్లి గ్రామం లోని రామాలయం గుడి లో ఆదివారం నాడు రాత్రి సమయం లో గుర్తు తెలియని వ్యక్తులు గర్భ గుడి లో ఉన్న మూడు వెండి కిరీటాలు, శటగోపం,బంగారు పూసలు,దింగలించారు. విషంయం తెలుసుకున్న గ్రామ ప్రజలు చిన్నంబావి ఎస్సై కృష్ణ ఓబుల్ రెడ్డి,కి పిర్యాదు చేశారు. గ్రామ ప్రజలు తెలిపిన వివరాల మేరకు కేసు నమోదు చేసి వెంటనే క్లూస్ టీమ్ ను పిలిపించి విచారణ చేస్తున్నామని ఎస్సై కృష్ణ ఓబుల్ రెడ్డి,తెలిపారు.

## క్రైస్తవ సోదరులకు క్రిస్తమస్ పండుగ శుభాకాంక్షలు

- తెలియజేసిన తెలుగుదేశం, జెనసేన నాయకులు

**టీ మీడియా, డిసెంబర్ 25, చింతూరు :**



రంపచోడవరం నియోజకవర్గం చింతూరు మండల తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం చింతూరు సిఎస్ఐ మరియు జెపిఎస్ చర్చిల వద్ద క్రిస్టమస్ సందర్భంగా క్రిస్టియన్స్ సోదరులకు తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ మండల కమిటీలు శుభాకాంక్షలు తెలియజేశాయి అలాగే తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అలానే తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు ఆయురారోగ్యాలతో ఉండాలని రానున్న కాలంలో ఉమ్మడి ప్రభుత్వం వచ్చి మంచి పరిపాలన ప్రజలకు అందించాలని సిఎస్ఐ చర్చి మరియు జెపిఎస్ చర్చి పాస్టర్స్ తో ప్రార్ధన జరిపించడం జరిగింది అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇలా చిన్నారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మల్లెల వెంకటేశ్వరరావు క్లస్టర్ ఇంచార్జ్ ఓబిళ్ళ నేని నరసింహారావు మండల బీసీ సెల్ అధ్యక్షులు ఆకోజు నూక చారి తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు పొదిలి రామారావు మండల సీనియర్ నాయకులు పసుపులేటి సల్మాన్ రాజు మండల కార్యదర్శి ముత్యాల శ్రీరామ్ జనసేన పార్టీ మండల అధ్యక్షులు మడివి రాజు, తీగల రవి కన్నారావు, దుర్గారావు, మహిళా నాయకురాలు తీగల కవిత తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ దుకాణాలను సందర్శించిన మంత్రి ఉత్తమ్

**టి మీడియా, డిసెంబర్ 25,. హుజూర్ నగర్ :**
నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తన నియోజకవర్గంలోని పలు రేషన్ దుకాణాలను సోమవారం సందర్శించారు. తెలంగాణాలో 89 లక్షల కుటుంబాలకు నెలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సరఫరా చేస్తున్న రేషన్ బియ్యం నాణ్యత, ఇతర అంశాలపై రేషన్ డీలర్లతో మాట్లాడారు. ప్రభుత్వాలు కిలో బియ్యానికి 39 రూపాయలు ఖర్చు పెట్టి ఉచితంగా ఇస్తున్న రేషన్ బియ్యాన్ని మిల్లర్లు గాని ఇతరులు ఎవరైనా రీ సైక్లింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల ఈరోజు సివిల్ సప్లైస్ కార్పొరేషన్ 56వేల కోట్ల అప్పుల్లో, 11వేల కోట్ల నష్టాల్లో ఉందని అన్నారు. ప్రతి ఏటా సివిల్ సప్లైస్ కార్పొరేషన్ పై కేవలం వడ్డీ భారమే 3వేల కోట్లుందన్నారు. రైస్ మిల్లర్ల దగ్గర 22వేల కోట్ల ధాన్యం నిల్వలు గత ప్రభుత్వం పెట్టడంపై సమీక్ష జరుపుతున్నామన్నారు. సివిల్ సప్లైస్ డిపార్ట్మెంట్ చేపడుతున్న ధాన్యం సేకరణ పద్దతులను, రేషన్ వ్యవస్థను మరింత మెరుగు పరిచే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి అన్నారు.

## మోదీ వ్యూహాలు

**మొదటిపేజీ తరువాయి**

ఆ పార్టీ గెలిచిన చోట అభ్యర్థులకు అటూ ఇటూగా ఇదే నిష్పత్తిలో ఓట్లు వచ్చి ఉంటాయని, మిగతా పార్టీలన్నీ కలసికట్టుగా ఉమ్మడి అభ్యర్థిని బరిలోకి దించితే బీజేపీని తుడిచిపెట్టేయవచ్చని అనుకుంటాం. ఇదే నిజమైతే బీజేపీ ఈసారి గెలుపొందడం అసాధ్యమనే చెప్పవచ్చు. కానీ అసలు తిరకాసు ఇక్కడే ఉంది. మొత్తం 545 స్థానాల లోక్‌సభలో ఎన్నికలు జరిగే 543 స్థానాలకు బీజేపీ పోటీ చేసింది 436 స్థానాల్లోనే. వాటిలో 303 గెలుపొందడం అంటే పోటీచేసిన స్థానాల్లో 70 శాతం గెలుపొందడం. ఇదొక లెక్కయితే.. గెలుపొందిన 303లో 224 సీట్లను ఏకంగా 50 శాతాన్ని మించిన ఓట్లతో గెలుపొందింది. అంటే 2019లోనే విపక్షాలన్నీ కలసికట్టుగా పోటీ చేసి ఉమ్మడి అభ్యర్థిని బరిలోకి దించి, క్షేత్రస్థాయిలో కూడా తమ ఓట్లన్నింటినీ ఉమ్మడి అభ్యర్థికి బదిలీ చేసినపక్షంలో బీజేపీని 224 సీట్లకు పరిమితం చేయగలిగేవి. అంటే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన కనీస సంఖ్య 272కు 48 సీట్ల దూరంలో నిలపగలిగేది. అంటే సొంతంగా బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేని స్థితిని కల్పించగలిగేది.



## కాలి నడకన శ్రీశైలంకు ఆర్టీసీ డ్రైవర్

### ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో సన్మానం

**టి మీడియా, డిసెంబర్ 25, ఖమ్మం బ్యూరో :**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నూతన ప్రభుత్వం ఏర్పాటు కావాలని,రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని, కాలినడకతో శ్రీశైలం భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకుని తన మొక్కులు తీర్చుకుంటానని మొక్కుకున్న ఆర్టీసీ డ్రైవర్ శ్రీ కాలసాని వీర లింగయ్య యాదవ్ తన కోరిక నెరవేరడంతో శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనానికి కాలినడకన విజయవంతంగా వెళ్లి మొక్కు తీర్చుకున్న ఆర్టీసీ ఖమ్మం డిపో డ్రైవర్ శ్రీ కాలసాని వీర లింగయ్య యాదవ్ ను ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు అనుబంధం) డిపో,రీజియన్ కమిటీల ఆధ్వర్యంలో పూలదండలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

సోమవారం సాయంత్రం ఖమ్మంలోని సిహెచ్ వి రామయ్య స్మారక భవనంలో గుండు మాధవరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజినల్ డిపో కమిటీల నాయకులు,కార్యకర్తలు వీర లింగయ్య యాదవ్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రీజినల్ ప్రచార కార్యదర్శి తోకల బాబు ప్రసంగిస్తూ,ఆర్టీసీ కార్మికులందరి ఆకాంక్షలు ప్రతిబింబించేలా వీర లింగయ్య యాదవ్ నూతన ప్రభుత్వం ఏర్పడాలని,ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలని మొక్కుకోవడం,అలాగే తన మొక్కును కూడా చాలా ధ్రుడనిచ్చయంతో విజయవంతంగా పూర్తి చేసుకోవడం అభినందనీయం అన్నారు.వీర లింగయ్య యాదవ్ కోరుకున్న మొక్కు ఆర్టీసి కార్మికుల అందరి అభిప్రాయమని.కావున నూతన ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని,ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సన్మాన గ్రహీత వీర లింగయ్య యాదవ్ ప్రసంగిస్తూ,ఆర్టీసీ కార్మికుడిగా నూతన ప్రభుత్వం ఏర్పాటుతో ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించబడాలని మొక్కు తీర్చుకున్న నన్ను అభినందించిన ఆర్టీసీ ఎస్డబ్ల్యుఎఫ్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఆర్టీసీలో 2014 కు పూర్వం ఉన్న పని పరిస్థితులు ఉండాలని తాను ఆకాంక్షిస్తున్నానని,ఈ రాష్ట్రంలో ప్రభుత్వం మారి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని బలంగా భావించానన్నారు.అదేవిధంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె సందర్భంలో రేవంత్ రెడ్డి సమ్మె చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులకు బాసటగా నిలిచారని మరీ ముఖ్యంగా ఛలో ట్యాంకుబండ్ సన్నివేశంలో రేవంత్ రెడ్డి గారి సాహసం తనకు గుర్తుండిపోయేలా చేసిందన్నారు.నూతన ప్రభుత్వ ఏర్పాటుతో ఆర్టీసీ కార్మికులకు మంచి రోజులు రానున్నాయని,తన ఆకాంక్షను తెలియజేస్తూ తను మొక్కుకున్న మొక్కని తీర్చుకున్నారని తెలిపారు.

కార్యక్రమ అధ్యక్షులు ఖమ్మం డిపో కార్యదర్శి గుండు మాధవరావు ప్రసంగిస్తూ, ఖమ్మం అర్బన్ మండలం వి వెంకటయ్య పాలెం గ్రామానికి చెందిన కాలసాని వీర లింగయ్య యాదవ్ పట్టుదలతో తన మొక్కును తీర్చుకోవడం అభినందనీయమన్నారు.ఒక సాధారణ ఆర్టీసీ కార్మికుడు ప్రభుత్వ మార్పు జరగాలి,ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలని కోరుకోవడం అంటే అది ఆర్టీసీ కార్మికులందరి అభిప్రాయంగా పరిగణించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.శ్రీ వీర లింగయ్య యాదవ్ ఏదైతే తాను ఆకాంక్షను వ్యక్తం చేస్తూ శ్రీశైలం మల్లికార్జున స్వామికి మొక్కుకున్నారో, నూతన ప్రభుత్వం ఏర్పాటుతో తన మొక్కును కూడా కాలినడకన శ్రీశైలం వెళ్లితీర్చుకోవడం అభినందనీయం మరియు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వీర లింగయ్య యాదవ్ ముక్కు తీర్చుకోవడానికి సహకరించిన కుటుంబ సభ్యులైన భార్య నాగమణి,కుమారుడు అన్వేష్ కుమార్ లకు కూడా అభినందనలు తెలిపారు. అత్యంత దీక్షతో తన మొక్కు తీర్చుకున్న వీర లింగయ్య యాదవ్ ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణలో రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పడ్డ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ కార్మికులకు అండగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు

ఈ కార్యక్రమంలో ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు పగిళ్లపల్లి నరసింహారావు,గుగ్గిళ్ళ రోశయ్య,మిర్యాల వెంకటేశ్వర్లు,నెల్లూరి భాస్కర్,బుగ్గవీటి లింగమూర్తి,డి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో మంత్రి పొంగులేటి పర్యటన

**టి మీడియా, డిసెంబర్ 25, ఖమ్మం బ్యూరో :**

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో మంగళవారం పర్యటించనున్నారు. ఈ మేరకు పర్యటన వివరాలను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 10గంటలకు ఉమ్మడి ఖమ్మంజిల్లా ఇన్ చార్జ్ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డితో పాటు వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజాపాలన పై సమీక్ష, విలేకరుల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 4గంటలకు వరంగల్ జిల్లా ఇన్ చార్జ్ మంత్రిగా మంత్రులు కొండా సురేఖ, సీతక్కలతో కలిసి వరంగల్ జిల్లా హన్మకొండలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజాపాలన పై సమీక్ష, విలేకరుల సమావేశంలో పాల్గొంటారు.

## ప్రేమ,కరుణ, అహింసల రూపమే యేసు రూపం

**కొట్టె సైదేశ్వరావు**

**టీ మీడియా, డిసెంబర్ 25, మేళ్ళ చెరువు రూరల్ :**

క్రిస్మస్ సందర్భంగా ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు కొట్టె సైదేశ్వరావు మేళ్ళ చెరువు మండలం రామాపురం గ్రామంలో ఉన్న చర్చి లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమం ఫాస్టర్ ప్రార్థనలు నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజములో హింస, దోపిడీ,నియంతృత్వం పెరిగిపోయి ప్రజలు నాన ఇబ్బందులు పడుతున్న వేళ రోమన్ సామ్రాజ్యంలో బెత్లెహాం గ్రామములో యేసు జన్మించి నియంతృత్వన్నికి చరమగీతం పలికినారు అని అన్నారు.ప్రజల కష్టాలు తొలగించడానికి స్వయంగా తాను ముళ్లకిరిటాలు,కొరడా దెబ్బలు తిని శిలువ మోసి వ్యక్తిగత హింస అనుభవించి ప్రజలను కష్టాల నుండి కాపాడినాడు.నియంతృత్వం నశించి ప్రజా పాలన తెచ్చిన యేసు జన్మదినాన్ని ప్రపంచంఅంతా క్రిస్మస్ పండుగను జరుపుకుంతున్నారని అన్నారు. ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కల్తీ వ్యాపారులతో

**మొదటిపేజీ తరువాయి**

పోలీస్ స్టేషన్‌కు చెందిన ఒక కానిస్టేబుల్‌ను ఇద్దరు కల్లు తయారీదారులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి నిషేధిత రూ.3 కోట్ల విలువ గల 30 కిలోల ఆల్ఫా జోలంను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.అల్ఫాజోలును కల్తీ కల్లులో తయారీలో వినియోగిస్తారు. కామారెడ్డి జిల్లాలో జరిగే కల్తీకల్లు కొందరు సిండికేట్‌గా ఏర్పడి మత్తు పదార్థాలను కలిపి విక్రయిస్తున్న విషయం ఇటీవల వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలోని కామారెడ్డి ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ కార్యాలయంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించే వ్యక్తి కల్లు తయారీదారులతో సంబంధాలు కలిగి ఉన్నట్లు బయటపడ్డాయి. వారి కోసం ఏకంగా ఆల్ఫా జోలం దందాను నిర్వహిస్తున్నట్లు ఫిర్యాదులు అందాయి.ఈనేపథ్యంలో పక్కా సమాచారంతో కానిస్టేబుల్‌తోపాటు మరో ఇద్దరిని హైదరాబాద్ కు చెందిన నార్కోటిక్స్ డిపార్ట్‌మెంట్ వారు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో మరి కొంతమంది ఎక్సైజ్ సిబ్బంది ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. మరికొందరిని అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు నార్కోటిక్స్ అధికారులు. ఈ విషయంపై కామారెడ్డి ఎక్సైజ్ సూపరిండెంట్ రవీందర్ రాజ్, కామారెడ్డి ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ విక్రమ్‌లను వివరణ కోరగా, తమకు విషయం తెలిసిందని లిఖితపూర్వకంగా ఎలాంటి ఆదేశాలు రాలేదని తెలిపారు.



## మహానందీశ్వరునికి ఆరుద్రోత్సవం

**టీ మీడియా, డిసెంబర్ 25, మహానంది:**

మహానంది క్షేత్రంలో స్వయంభుగా వెలసిన మహానందీశ్వర స్వామి వారికి మంగళవారం పౌర్ణమి పురస్కరించుకొని ఆరుద్ర నక్షత్రం సందర్భంగా పూజలు నిర్వహిస్తున్నారని ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, ఏఈఓ మధు, ప్రధాన అర్చకులు అర్జున శర్మ, వేద పండితులు రవిశంకర అవధాని, హనుమంతరాయ శర్మ, పర్యవేక్షకులు ఓ వెంకటేశ్వర్లు, ప్రోటోకాల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, పాత్రికేల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ఆరుద్ర నక్షత్రం పౌర్ణమితో కూడి రావడం ఎంతో విశిష్టం అన్నారు. అందువల్ల పౌర్ణమి గడియాల్లో రాత్రి 9:30 గంటల నుంచి 11:30 గంటల వరకు మడితో చేసిన శుద్ధ అన్నంతో, అన్నాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని కోరారు.



## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

### - పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్

**టీ మీడియా, డిసెంబర్ 25, వనపర్తి బ్యూరో :**

18వ నారికేల గురుస్వామి ప్రభాకర్ చారిని ఘనంగా సన్మానించిన ముత్తు కృష్ణ గురుస్వామి శిష్య బృందం మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ వనపర్తి అయ్యప్ప దేవాలయంలో సోమవారం ప్రభాకర్ చారి గురుస్వామి 18వ సారి మాల వేసుకుని శబరి యాత్ర చేస్తున్న సందర్భంగా వనపర్తి అయ్యప్ప దేవాలయంలో ఘనంగా అభిషేకము అష్టోత్తరము పడిపూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ముక్త కృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ మహా పడిపూజ కు 18 సంవత్సరాల నిండిన గురుస్వాములచే మంగళ స్నానాలు చేయించి ప్రభాకర్ చారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నగేష్, సెక్రటరీ ముత్తు కృష్ణ గురుస్వామి, కటకం చంద్రుడు, కాగితాల లక్ష్మీనారాయణ, పుట్టపాకల మహేష్, వెంకన్న ప్రకాష్, గోపాలదిన్నె బాల్రెడ్డి, రామకృష్ణ ,ప్రవీణ్ గౌడ్, రాఘవ, నరేందర్, వెంకటయ్య, ఎల్వి చారి, రఘుమారెడ్డి, రమేష్ అయ్యావారు తదితరులు పాల్గొన్నారు.



## క్రిస్టియన్ సోదరులకే మొదటి అవకాశం

### - క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే
### - తూడి మేఘారెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 25, వనపర్తి బ్యూరో :**

వనపర్తి పట్టణంలోని బాల్నగర్ లో గల ఎంబి చర్చ్, ఇందిరా కాలనీలో గల న్యూ జెర్సాలెం చర్చిలో సోమవారం సాయంకాలం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.ఈ సందర్భంగా ఆయన మొదటగా కేకును కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నియోజకవర్గంలోని క్రిస్టియన్లు అందర్నీ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో మీకు సంబంధించిన ప్రభుత్వ పథకాలలో వనపర్తి నియోజకవర్గం ముందు వరసలో నిలబెట్టినందుకు ప్రయత్నం చేస్తానని ఆయన పేర్కొన్నారు.క్రిస్టియన్ సోదరులు తమకున్న సమస్యలతో ఇబ్బంది పడకుండా ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వీలైనంత తొందరగా సమస్యలు పరిష్కరించి మీకు అండగా నిలబడతానని ఆయన వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు మరియప్ప స్టీఫెన్లతో పాటు చర్చి పెద్దలు సాల్మన్ శ్రీను వాసంత్ ఆంజనేయులు ఎంబి చర్చ్ చైర్మన్ పిడి సుకన్య సెక్రటరీ రోనాల్డ్ ట్రెజర్ కళానందం జయ ఆనంద్ ఎర్నస్ట్ రవికుమార్ పాస్టర్ ఉదయ్ కుమార్ జేవియర్ కౌన్సిలర్లు వెంకటేష్ విభూది నారాయణ మాజీ కౌన్సిలర్ కమలమ్మ ప్రేమలీల చీర్ల సత్యం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్ బొంబాయి మన్నెం జీటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రముఖ వ్యాపారవేత్త జన్మదిన వేడుకలు

### - చిత్ర నిర్మాత డా. నాగం తిరుపతి రెడ్డి




**టీ మీడియా, డిసెంబర్ 25, రేవల్లి :**

ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీయ నాయకులు, విజన్ గ్రూప్ అధినేత డాక్టర్ నాగం తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు హైదరాబాదులోని తమ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సతీసమేతంగా పాల్గొని, తిరుపతిరెడ్డి దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగం తిరుపతిరెడ్డి వ్యాపారంలో ఎదిగిన విధంగానే రాజకీయంలో కూడా ఎదగాలని ఆకాంక్షించారు. ఆ భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలిగించాలని దీవించారు. అదేవిధంగా తిరుపతి రెడ్డి రూపొందించిన 2024 సంవత్సరం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరణ చేశారు. కార్యక్రమానికి రావుల చంద్రశేఖర్ రెడ్డి హాజరై వారిని దీవించారు. వనపర్తి నియోజకవర్గం నుండి రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతరం డా. నాగం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ నిరంజన్ రెడ్డికి, రావుల చంద్రశేఖర్ రెడ్డి కి, కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. తాను ఇప్పటివరకు చేస్తున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తానని, అందరికీ సేవ చేసే భాగ్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ సంవత్సరం నాలుగు వెంచర్లతో పాటు, మంచి కంటెంట్ ఉన్న సినిమా కూడా చేస్తానని తెలిపారు. ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే తెలియజేస్తానన్నారు.



## ఘోర రోడ్డు ప్రమాదం.. ఆరుగురు మృతి

**టి మీడియా, డిసెంబర్ 25,నల్లగొండ:**

జిల్లాలో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు చనిపోయారు. పాదచారుడిని బైకిస్టు ఢీకొట్టడంతో అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందారు. టాటా ఏస్ వాహనాన్ని ట్యాంకర్ ఢీకొట్టడంతో నలుగురు చనిపోయారు. ఈ రెండు ప్రమాదాలు నిడమనూరు మండల పరిధిలో జరిగాయి. మండలంలోని వేంపాడు స్టేజి వద్ద రాత్రి 10 గంటల సమయంలో నడుచుకుంటూ వెళ్తున్న రమావత్ కేశవ్ ను బైక్ ఢీ కొట్టింది. దీంతో రమావత్ కేశవ తో పాటు బైకిస్ట్ నాగరాజు ఇద్దరూ అక్కడిక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదం గురించి తెలుసుకున్న కుటుంబ సభ్యులు పెద్దవూర మండలం పల్లేవాని కుంట తండా, పుల్యా తండాకు ఏడుగురు టాటా ఏస్ వాహనంలో ప్రమాదస్థలికి బయలుదేరారు. నిడమనూరు మండలం శాఖాపురం సమీపంలోటాటా ఏస్ వాహనాన్ని ట్యాంకర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదాల సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయచర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను మిర్యాలగూడ ఆసుపత్రికి తరలించారు. రెండు ప్రమాదాల్లో మల్లేవని కుంట తండాకు రమవత్ సేవలు (19),రమావత్ గణ్య(40), రమావత్ నాగరాజు, పుల్య తండాకు చెందిన రమావత్ పాండు (42), రమావత్ బుజ్జి (38), వెంపాడుకు చెందిన బురుసు సైదులు (60) పోలీసులు గుర్తించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ మరణాలతో పుల్య తండాలో విషాదం అలుముకుంది. పేదరికంలో ఉన్న మృతుల కుటుంబాలను ఆదుకోవాలని బంధువులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

అయితే జిల్లాలో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల ఘటనలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాల్లో పలువురు మృత్యువాత పడటంపై తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని, మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని కేసీఆర్ కోరారు.



## క్రిస్మస్ వేడుకల్లో మంత్రులు పొంగులేటి, తుమ్మల

**టి మీడియా, డిసెంబర్ 25ఖమ్మం :**

నగరంలోని చర్చికాంపౌండ్ లోని సీఎస్ఐ చర్చి లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తెలంగాణ వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొనిప్రత్యేక ప్రార్థన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చి ఫాదర్, బిషప్ లు ఈ సందర్భంగా ఇద్దరి మంత్రులకు ఆశీర్వచనలను అందచేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ముందుగా క్రైస్తవ సోదరులకు ప్రత్యేకంగా క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. యేసు క్రీస్తు చల్లని చూపు తెలంగాణ ప్రజలు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల మీద ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు.

## వాజ్ పేయి జయంతి: బిజెపి శ్రేణుల ఘన నివాళి

**టీ.మీడియా,డిసెంబర్25,న్యూ ఢిల్లీ:**



మాజీ ప్రధాని, దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని బీజేపీ శ్రేణులు ఘనంగా జరుపుకుంటున్నాయి. వాజ్‌పేయి 99వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీతో పాటు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పలువురు నివాళులు అర్పించారు.ఆయన స్మారక చిహ్నం ‘ సదైవ్ అటల్’ వద్దకు చేరుకున్న బీజేపీ నేతలు ఘనంగా నివాళి అర్పించారు. ప్రధానితో పాటు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్, కేంద్రమంత్రి నిర్మాలా సీతారామన్, బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాలు నివాళులు అర్పించారు..

## మహానంది క్షేత్రానికి చేరిన అయోధ్య రాముని అక్షింతలు

**టీ మీడియా, డిసెంబర్ 25, మహానంది:**



మహానంది పుణ్యక్షేత్రానికి అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు నుంచి శ్రీరామ హరిదాక్షితలను పంపించారు. సోమవారం ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి, వేద పండితులు రవిశంకర అవధాని, రాఘవేంద్ర శర్మ, ఆర్ఎస్ఎస్ నాయకులు, స్థానికులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జనవరి ఒకటవ తేదీ నుంచి 5వ తేదీ వరకు మహానంది గ్రామంలోని ప్రతి ఇంటికి అయోధ్య రాముని అక్షింతలు చేర్చడం జరుగుతుందన్నారు. జనవరి 22వ తేదీన శ్రీ రామచంద్రుని ప్రతిష్ఠోత్సవం రోజున మనమంతా పండుగ జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల కు చెందిన దాత లక్క బోయిన ప్రసాద్, ఆర్ఎస్ఎస్ నాయకులు మార్తాల జనార్దన్ రెడ్డి, దస్తగిరి రెడ్డి, గోపాలకృష్ణ, సమరసత సేవా సమితి ప్రతినిధులు శ్రీలక్ష్మి రమేష్ దంపతులు, కొప్పురపు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బోదాపురంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### కార్యక్రమానికి హాజరైన వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్

### వందమంది కి నూతన వస్త్రములు పంపిణీ

**టీ మీడియా, డిసెంబర్ 25, ములుగు బ్యూరో :**



ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని బోధపురం గ్రామపంచాయతీలో క్రిస్టమస్ పండుగ పర్వదినం సందర్భంగా, ఏసుక్రీస్తు ప్రార్థన మందిరంలో 100 మంది మహిళలకు నూతన వస్తువులు స్థానిక సంఘ కాపరి ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్ హాజరై నూతన వస్త్రాలను వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినం పండుగ సందర్భంగా వందమంది మహిళలకు చీరలు పంపిణీ చేయడం ఎంతో సంతోషకరమని ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చి అనేకమందికి రక్షకుడుగా ఉన్నాడని ఇటువంటి పండుగలు జరుపుకోవడం చాలా సంతోషమని వారన్నారు. అనంతరం సంఘ కాపరి కర్ని లూకా క్రిస్మస్ సందేశాన్ని అందించారు ఏసుక్రీస్తు లోక రక్షకుడు అని యేసు క్రీస్తు ద్వారా శాంతి సమాధానం కలుగుతుందని, ప్రపంచ దేశాలలో పండుగగా నిర్వహించుకునే ఏకైక పండుగ క్రిస్టమస్ అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వాసులు ఇస్సాకు, నరేష్, మహేష్, ఇర్మియ య,విక్టోరియా, రుతమ్మ దయావతి శార ,సపోర, కౌసల్య, సంఘ పెద్దలు విశ్వాసులు గ్రామస్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దర్యాప్తులో ఉన్న కేసులలో సమగ్ర విచారణ చేయాలి

- నేర సమీక్ష సమావేశంలో

జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి



**టీ మీడియా, డిసెంబర్ 25, వనపర్తి బ్యూరో :**
నమోదు అయ్యే ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టి పకడ్బందీగా ఇంటరాగేషన్ రిపోర్ట్ తయారు చేసి కోర్టు లో చార్జి వేయడం ద్వారా నిందితులకు పడే శిక్షల శాతం మరింత పెంచేందుకు పోలీస్ అధికారులు కృషి చేయాలనీ జిల్లా ఎస్పీ శ్రీమతి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో నెలవారి నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని పోలీస్‌స్టేషన్లలో పెండింగులో ఉన్న కేసులను వివరాలను పోలీసు అధికారులను అడిగి తెలుసుకుని పెండింగులో ఉన్న కేసులను సత్వరమే పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు.
ఈ నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ యుఐ కేసులు ఉమెన్ అగైనెస్ట్ కేసులు పోక్సో కేసుల పరిష్కారం కన్వెన్షన్ పై దృష్టి సారించాలి.సమగ్ర విచారణ ద్వార నిందితులకు శిక్ష పడేవిధంగా చేసి బాధితులకు న్యాయం చేకూరేలా అధికారులు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.అలాగే పోలీస్ స్టేషన్ కు వివిధ రకాల అభ్యర్ధనలు ఫిర్యాదులు సమాచారం సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి తగు సేవలు అందించాలని వారితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు.
పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ త్వరితగతిన న్యాయస్థానం ద్వార తీర్పు వెలువడేలా చేసి శిక్షల రేటును పెంచాలని కోరారు. అందర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలి అన్నారు. ఫోక్సో ఎస్సీ ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్షీ షీట్ దాఖలు చేయాలన్నారు. నేరాలు జరిగే ప్రదేశాలు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రదేశాలు హాట్ స్పాట్ గా గుర్తించి పాయింట్ బుక్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ బుక్ ను తనిఖీ చేసేటట్లు చూసుకోవాలని సూచించారు.కమ్యూనిటీ పోలీసింగ్ లో బాగంగా పట్టణాలలో, గ్రామాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలలో పని చేయని వాటిని గుర్తించి అందు బాటులో తీసుకురావాలని సూచించారు. జిల్లా లో సీసీ కెమెరాలను మరింత పెంచేందుకు వాటి గురించి ప్రజలకు అవగాహన కల్పించి, సీసీ కెమెరాలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకునేల చూడాలని తెలిపారు. ప్రతి కేసులో నిందితులకు సంభందించి పాపిలాన్ డివైస్ ను ఉపయోగించి ఫ్రింగర్ ప్రింట్ తీసుకోవాలని తద్వారా భవిష్యత్ లో వారు ఏ నేరం లో పాల్గొన్న గుర్తించేందుకు సులభతరం అవుతుందని అన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి అమౌంట్ బ్లాక్ అయిన పిర్యాదులను తప్పనిసరిగా సైబర్ క్రైమ్ కేసు నమోదు చేయాలన్నారు. గ్రామాలు, పాఠశాల లు, కళాశాలలో సైబర్, కమ్యూనిటీ పోలీస్ అవేర్నెస్ ప్రోగ్రాం లు నిర్వహించాలని సూచించారు.
ప్రతి ఒక్కరు క్రమశిక్షణను కలిగి ఉండాలని, బాధ్యత తో విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలోని గంజాయి డ్రగ్స్ వాటిపై నిగా పెంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రామదాసు తేజావత్ , వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్ , కొత్తకోట ఇన్స్పెక్టర్ రవిపాల్, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ , జిల్లా ఎస్ బి ఎస్ ఐ జలంధర్ రెడ్డి , జిల్లా లోని స్టేషన్ ల ఎస్సై లు, ఐటీ డిసిఆర్బి సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా క్రిస్మస్ సంబరాలు

- ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు



**టి మీడియా, డిసెంబర్ 25,హైదరాబాద్:**
తెలుగు రాష్ట్రాల్లో క్రిస్మస్ సంబరాలు అంబరాన్నంటాయి. ప్రార్థనా మందిరాలన్నీ కళకళలాడుతూ కనిపిస్తున్నాయి. క్రైస్తవ సోదరులు ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకుంటున్నారు. ఏసుక్రీస్తు జన్మించిన పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల్లో చర్చిలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. చర్చిలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఆసియా ఖండంలోనే రెండో అతిపెద్దదైన మెదక్ చర్చ్‌లో ఘనంగా ఏర్పాట్లు చేశారు. 100వ పడిలోకి అడుగిడుతున్న సందర్భంగా ఏడాదిపాటు సంబరాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ చర్చ్ నిర్మాణానికి అప్పట్లో పదేళ్ల సమయం పట్టింది. 14 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన ఈ చర్చ్ 1924లో ప్రారంభమైంది.ఈ చర్చ్‌ను చూసేందుకు దేశ విదేశాల నుంచి భక్తులు వస్తుంటారు. ఇక్కడ జరిగే క్రిస్మస్ వేడుకల్లో స్థానికులే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. జనవరి ఒకటి వరకూ భక్తుల తాకిడి తీవ్రంగా ఉంటుందని, అయినా ఎలాంటి అసౌకర్యాలుకలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు నిర్వాహకులు. హైదరాబాద్, సికింద్రాబాద్‌లోని చర్చిలన్నింటినీ సుందరంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పర్వదిన వేడుకల్లో పాల్గొంటున్నారు.ఆంధ్రప్రదేశ్‌లోనూ క్రిస్మస్ పండుగ సందడి నెలకొంది. చర్చిల్లో క్రీస్తు ఆరాధన, పవిత్ర బోధనలు కొనసాగుతున్నాయి. ప్రత్యేక ప్రార్థనలు కూడా చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇడుపులపాయ ప్రేయర్ హాల్ లో క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. వైఎస్ భారతి, వైఎస్ విజయమ్మ ఇతర కుటుంబ సభ్యులు కూడా ప్రార్థనలు చేశారు.క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో సెక్యులర్ ప్రభుత్వం ఏర్పడిందని, మతసామరస్యాన్ని కాపాడుకుంటూ, పరిపాలన ప్రజాస్వామికంగా, పారదర్శకంగా కొనసాగిస్తామన్నారు.ఖమ్మం వైరా రోడ్‌లోని చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.. ఈ వేడుకలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరైయ్యారు..చర్చ్ ఫాదర్ సురేష్ కుమార్, ఫాదర్ బాలజోజి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి తుమ్మలను ఆశీర్వదించారు.. ఏసుప్రభు దయ వల్ల రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని..రాబోయే రోజుల్లో ప్రజలు అందరూ బాగుండాలి అని కోరుకుంటూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు మంత్రి తుమ్మల.

## అనాథ శరణాలయంలో పవన్ కల్యాణ్ సతీమణి క్రిస్మస్ వేడుకలు



**టి మీడియా, డిసెంబర్ 25,హైదరాబాద్ :**
జనసేన పార్టీ అధినేత, టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అర్ధాంగి అనా కొణిదెల అనాథ బాలల నడుమ క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. హైదరాబాద్ బాలాజీ స్వర్ణపురి కాలనీలో ఉన్న జీవోదయ హోమ్ ఫర్ చిల్డ్రన్ అనాథ శరణాలయానికి వెళ్లారు. అక్కడి చిన్నారులతో కలిసి ఆమె కేక్ కట్ చేశారు. అనాథ బాలలతో ముచ్చటించి వారి విద్యాబుద్ధుల గురించి తెలుసుకున్నారు. అనాథాశ్రమం నిర్వాహకులకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా పవన్ అర్ధాంగిని జీవోదయ చిల్డ్రన్ హోమ్ నిర్వాహకులు సత్కరించారు.

## 29న మేడిగడ్డకు మంత్రులు ఉత్తమ్, శ్రీధర్ బాబు..



**టి మీడియా, డిసెంబర్ 25,హైదరాబాద్:**
మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు మేడిగడ్డ బ్యారేజీని సందర్శించనున్నారు. ఈ నెల 29న హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయల్దేరనున్న మంత్రులు.. మేడిగడ్డ బ్యారేజీ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ప్రాణహిత, కాళేశ్వరం ప్రాజెక్టులను గురించి వివరిస్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల జరిగిన లాభ, నష్టాలు, ప్రాజెక్టు వ్యయం, కొత్త ఆయకట్టు, స్థిరీకరణ ఆయకట్టు, ప్రాజెక్టు నిర్వహణకు అవసరమైన విద్యుత్, మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల సమస్యలు, వాటి పరిష్కారాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహిస్తారు ..కాళేశ్వరం ప్రాజెక్టు అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అనంతరం మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలను సందర్శిస్తారు. పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని ఈఎన్‌సీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ప్రాజెక్టు నిర్మాణ సంస్థలు, సబ్ కాంట్రాక్టర్లు, నిర్మాణంతో సంబంధమున్న అందరికి సమాచారం అందించాలని, పాల్గొనేలా చూడాలని స్పష్టం చేశారు.




## సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ అమీతుమీ

**టి మీడియా, డిసెంబర్ 25,హైదరాబాద్:**
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేసిన కాంగ్రెస్ -సీపీఐ పార్టీలు.. సింగరేణి ఎన్నికల్లో అమీతుమీ తేల్చుకోవడానికి ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే రెండు పార్టీల అనుబంధ కార్మిక సంఘాలు- ఐఎన్‌టీయూసీ (కాంగ్రెస్), ఏఐటీయూసీ (సీపీఐ) యూనియన్లు పోటాపోటీగా ప్రచారం సాగిస్తున్నాయి. గుర్తింపు సంఘం ఎన్నికల్లో రెండు యూనియన్లు కలిసి పోటీ చేస్తాయని చర్చ సాగినా అది జరగలేదు. పార్టీలుగా కలిసిన మనసులు.. కార్మిక సంఘాలుగా మాత్రం కలవలేక పోయాయి.ఈనెల 27న జరుగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ ఐ ఎన్ టి యు సి అనుబంధ సి.పి.ఐ అనుబంధ ఎ ఐటి యు సి ఎవరికి వారే పోటీకి సిద్ధమయ్యారు. ఈ రెండు యూనియన్ల మధ్య పొత్తు ఉంటుందని అందరూ భావించిన తరుణంలో ఆ దిశగా ఇరు పార్టీల నాయకులు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. దీంతోఏ ఐటి యు సి, యూనియన్లు ఎలాంటి పొత్తు లేకుండా ఎవరికి వారే పోటీ చేయాలనినిర్ణయించుకున్నారు.ప్రస్తుతం సింగరేణిలో నెలకొన్న పరిస్థితులను బట్టి ఈ రెండు యూనియన్ల మధ్య ప్రధాన పోటీ కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో రెండు యూనియన్ల నాయకులు ప్రచారంలో పరస్పర ఆరోపణలు, విమర్శలకు పాల్పడుతూ ఎన్నికల్లో పై చేయి సాధించేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పరిణామం కాంగ్రెస్, సీపీఐ పార్టీలను కలవరపెడుతున్నప్పటికీ పరిస్థితులు అనివార్యంగా మారడంతో చేసేది ఏమీ లేక ఫలితాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అసెంబ్లీలో దోస్తీ సింగరేణిలో కుస్తీ పడుతున్న పోరు కోల్ బెల్ట్ ప్రాంతంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ఏఐటీయూసీ నేతలు ఫుల్ ధీమాగా ఉన్నారు. పొత్తులు లేకుండా.. విజయం సాధిస్తామని అంటున్నారు ఎర్ర జెండా లీడర్లు. కాంగ్రెస్ విధానాలు చూసి కార్మికులు ఓట్లు వేస్తారని అంటున్నారు ఐఎన్‌టీయూసీ నేతలు చెబుతున్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇస్తున్నారు. సింగరేణి కార్మికులకు మంత్రి పొంగులేటి హామీకార్మిక వర్గంలో పట్టున్న రెండు యూనియన్లు ప్రత్యర్థులుగా తలపడుతుండడంతో ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది. సర్దుబాటు చేసుకుని కలిసి పోటీ చేస్తే మాత్రం విజయం రెండు యూనియన్లు స్వంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విడివిడిగా తొడగొడుతున్న రెండు యూనియన్లలో ఎవరిని విజయం వరిస్తుందో చూడాలి.

## అభయ ఆంజనేయ స్వామి దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే



**టీ మీడియా, డిసెంబర్ 25, పెద్దపల్లి బ్యూరో :**
పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామ%శీ% లోని గరుడా ఆంజనేయ స్వామి ఆలయాన్ని నూతనంగా నిర్మించిన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామదేవతల ఆశీర్వాదం తీసుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు, ఆయనకు గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ మహిళలు మంగళహారతులతో, డప్పు కళాకారులు నృత్యాలతో, స్వాగతం పలికారు ఎమ్మెల్యేగా గెలిచి కాల్వ శ్రీరాంపూర్ మండలానికి మొట్టమొదటిసారిగా సోమవారం గంగారం గ్రామానికి రావడం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. విజయ రమణారావుకు గోపగోని సారయ్య గౌడ్ కు మేడి అశోక్ గౌడ్ తో పాటు ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించడం జరిగింది. విజయ రమణారావు గ్రామంలోని యువకులతో మహిళలతో ఆప్యాయంగా పలకరించడం జరిగింది. విజయ రమణారావు మాట్లాడుతూ కాల్వ శ్రీరాంపూర్ మండల ఓటర్లు నాపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు అలాగే గంగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ తో గెలిపించినందుకు గ్రామ ప్రజలందరికీ రుణపడి ఉంటానని చెప్పడం జరిగింది ఆ యొక్క ఆంజనేయస్వామి ఆశీర్వాదం గ్రామ ప్రజలందరికీ ఉండాలని , ప్రజలు సంతోషంగా ఉండాలని, కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాజనవెన సదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్,ఆలయ కమిటీ చైర్మన్ ఈర్ల ఓదెలు, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక నరసయ్య, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య,మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బద్రి, ఉప సర్పంచ్ మేడి తిరుపతి, రేకుల రఘు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాచారం అడగడం మన హక్కు

- గంధం రవికుమార్



**టీ మీడియా, డిసెంబర్ 25, వనపర్తి బ్యూరో :**
భారత రాజ్యాంగం పౌరులకు కొన్ని ప్రాథమిక హక్కులకు హామీ ఇచ్చింది. 21వ అధికరణం జీవించే హక్కు నిచ్చింది. ఎవరి భద్రతకు ప్రమాదం కనిపించినా వారికి సరియైన భద్రత కల్పించడానికి ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. వేలాది మంది పౌరులకు ఆవిధంగా భద్రత కల్పించడానికి ప్రభుత్వాలు కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చు చేస్తున్నాయి. సమాచార హక్కు బిల్లుతోపాటు పార్లమెంటులో సమర్పించిన "లక్ష్యాలు, కారణాల ప్రకటన" (స్టేట్మెంట్ ఆఫ్ ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్) సమాచార హక్కును రాజ్యాంగం 19వ అధికరణలోని భావవ్యక్తీకరణ స్వేచ్ఛలో అంతర్భాగంగా గుర్తించింది. ఒకవైపు ప్రాథమిక హక్కుగా గుర్తించి, సమాచార హక్కు గురించి ప్రచారం చేయకపోవడం మంచి పరిపాలన అనిపించుకోదు!స్తబ్దంగా ఉన్న మానవ జీవితాన్ని ఒక్కసారిగా పరుగు పెట్టించిన చక్రం ప్రగతికి మార్పుకు సంకేతమైన చక్రం .ధర్మానికి చిహ్నంగా భావింపబడే దేశం, ఆ ధర్మచక్రాన్ని జాతీయ జెండాపై నిలిపి పూజించే ఏకైక దేశం. అవినీతి గ్రాహ్యక సూచికలో 78వ స్థానంలో", మానవాభివృద్ధి పట్టికలో 130వ స్థానంలో తలవంచి ఎందుకు నిలబడింది? మన రాష్ట్రంలోని గ్రామాలలో 30 లక్షల కుటుంబాలు ఒక్క పూట భోజనంతో రోజులు వెళ్లదీస్తున్నాయి. 35% బాలలు (5 సంవత్సరములలోపు) పోషకాహార లోపంతో తగిన బరువు లేదు. 53% స్త్రీలు రక్తహీనతతో బాధపడుతున్నారు". సస్యశ్యామలమైన, పుష్కలమైన వనరులున్న బంగారు భూమిలో ఈ పేదరికం తాండవించడానికి బలమైన కారణం అవినీతి. మునిసిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో కూడా 5 నుండి 20 లక్షలు ఖర్చు చేయగల రాజకీయ పక్షాలు, 21 లక్షల నగదును కూడా చేతబట్టుకు తిరిగే సివిల్ సర్వెంట్లు, పప్పుల్లో, నూనెల్లో కూడా విష దార్థాలు కల్తీ చేసి అమ్ముకోగల వ్యాపారులు ఇంతటి గాఢాంధకారంలో చిరు దీపం సమాచార హక్కు ! సరిహద్దుల్లో అనునిత్యం యువసైనికుల రక్తతర్పణమే మనం ఇక్కడ స్వేచ్ఛగా ఎంజాయ్ చేయడానికి ఆధారం! వారు అడ్డు నిలబడకపోతే కొన్ని గంటల్లో దేశాన్ని ఇక్రమించగల సత్తా శతృదేశాలకు ఉంది. (మన సైనికుల సంఖ్య పది లక్షలు కానీ చైనా సైనికుల సంఖ్య 28 లక్షలు). సమాజంలో ఇంత అవినీతి పేరుకుపోతుంటే వారి త్యాగాలకు, నిస్వార్థతకు ప్రయోజనం ఏముంటుంది? వారెవరికోసమైతేరక్తం ధార పోస్తున్నారో ఆ ప్రజలను కొందరు స్వార్ధపరులు పీడించుకు తింటుంటే, అవమానాలపాలు చేస్తుంటే - మనలో దేశభక్తి ఏ కోశాన అయినా ఉంటే ఒక చైతన్యవంతులైన పౌరునిగా ఈ అవినీతిపై పోరాడాలి. కత్తులు, కర్రలు పట్టనవసరంలేదు, సమాచార హక్కును వినియోగించండి, అడగండి ప్రచారం చేయండి, అనుమానం ఉన్న ప్రతిచోట దరఖాస్తు చేయండి, బయటికి లాగండి, సంఘటితంగా ఫిర్యాదు చేయండి, శిక్షించండి!అవినీతిని నిర్మూలించిన రోజే మన దేశంలో కోట్లాది పిల్లలకు కడుపునిండా అన్నం దొరుకుతుంది, పేదరికం మాయమవుతుంది, భారత దేశం శక్తివంతమైన దేశంగా వెలుగుతుంది.

## జిల్లావాసికి దక్కిన గౌరవం

- సత్కారించిన జిల్లా అసోసియేషన్ సభ్యులు దయానంద్



**టీ మీడియా, డిసెంబరు 25, వనపర్తి బ్యూరో :**
తెలంగాణ రాష్ట్ర హాకీ అసోసియేషన్ లో వనపర్తి ప్రాంత వాసి బోలేమోని కుమార్ కు దక్కిన గౌరవం శాలువ పూలమాలతో సత్కారించిన జిల్లా అసోసియేషన్ సభ్యులు దయానంద్. నూతనంగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర హాకీ అసోసియేషన్ ఎన్నికలలో వనపర్తి ప్రాంత వాసి బోలె మోని కుమార్ కి దక్కిన గౌరవం. తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి గా ఎన్నికైన సందర్భంగా శాలువ పూల మాలతో సత్కరించిన జిల్లా హాకీ అసోసియేషన్ సభ్యులు టి. దయానంద్. ఈ సందర్భంగా జిల్లా హాకీ అసోసియేషన్ సభ్యులు దయానంద్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా లో హాకీ అసోసియేషన్ ఏర్పాటు చేసినపటి నుంచి జిల్లా హాకీ సెక్రటరీ గా ప్రధాన భాద్యత లు స్వీకరి%శీ%చిన బోలెమోని కుమార్ వనపర్తి ప్రాంతంలో హాకీ లో క్రీడాకారులకు అందుబాటులో ఉంటూ వనపర్తి హాకీ క్రీడలో రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చే %శీ%దుకు వనపర్తి ప్రాంత%శీ% లో ప్రస్తుతం 170 మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణి%శీ%చారు. మరి కొంత మంది స్పోర్ట్స్ కోటా లో ఆర్మీ, పోలీస్ వంటి ఉద్యోగాలు సాధించారు. వీటితో పాటు నిరుపేద క్రీడాకారులకు తన వంతు సహాయాన్ని అందిచడం లో ముందు ఉంటారని తెలిపారు. ఇంతటి గుర్తింపు ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర హాకీ అసోసియేషన్ కి తెలంగాణ రాష్ట్ర హాకీ ప్రధాన కార్యదర్శి భీమ్ సింగ్, రాష్ట్ర హాకీ అధ్యక్షులు కొండ విజయ్, మహబూబ్ నగర్ హాకీ సెక్రటరీ గోడూర్ శ్రీనివాస్ ధన్యవాదములు తెలియ జేశారు.

## మాజీ ప్రధాని అటల్ బిహార్ వాజపేయి జయంతి

- సందర్భంగా గ్రామాలలో బీజేపీ జెండా ఆవిష్కరణ



**టీ మీడియా, డిసెంబర్ 25, చింతూరు :**
అటల్ బిహార్ వాజ్ పేయి జయంతి సందర్భంగా వీరాపురం గ్రామం లో మాజీ బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు తుర్రం అశోక్ కుమార్ దొర అధ్యక్షతన సీనియర్ నాయకులు నామాల శ్రీను పార్టీ జెండా ఎగరావేశారు అనంతరం నాయకులు అశోక్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి పని చేయటానికి కృషి చేస్తామని గ్రామాలలో పార్టీ బలపడితే మండలం లో, జిల్లా లో బలపడినట్టే అని పార్టీ పెద్దలు పార్టీ బలోపేతానికి గ్రామాల పై దృష్టి పెట్టాలని చెప్పారు.గ్రామాలలో పార్టీ స్తూపలు కట్టటానికి ఆర్థిక సహాయం డా". హేమ నాయక్ అందించారు ఈ కార్యక్రమంలో నాయకులు మోసం. నరేష్, కురుసం. ప్రసాద్ దొర, తుర్రం. రాజా శేఖర్, పిసం. సత్తిబాబు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

- బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి



**టీ మీడియా, డిసెంబర్ 25, వనపర్తి బ్యూరో :**
యేసుక్రీస్తు జన్మదినం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో క్రైస్తవ సోదరులతో కలిసి రోగులకు పండ్లు పంచిన బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, దైవజనులు రెవ,, స్టీవెన్ ప్రకాష్, డి, యాకోబు, గంధం ప్రసాద్, కేశవులు, గిద్యోను, జయమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దత్త జయంతి ఉత్సవాలు



**టీ మీడియా, డిసెంబర్ 25, హుజూర్ నగర్ :**
హుజూర్నగర్ షిరిడి సాయి సమాజం ఆధ్వర్యంలో సాయిబాబా మందిరం నందు ప్రతి సంవత్సరం మాధరినిగానే ఈ సంవత్సరం కూడా దత్త జయంతి ఉత్సవాలు రెండు రోజులు జరుగుచున్నవి. అందులో భాగంగా మొదటి రోజు సోమవారం ఉదయం 10 గంటలకు సాయిబాబా దత్తాత్రేయ స్వాముల ఊరేగింపు నగర సంకీర్తన, భిక్షాటన కార్యక్రమం శోభాయాత్రను భాజా భజంత్రీలచే భక్తుల జయజయధ్వనాల మధ్య కోలాట ప్రదర్శనలచే హుజూర్నగర్ మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన గారు ప్రారంభించినారు. తదుపరి మూలమూర్తులకు గులాబీ, చామంతి ,మల్లెపూవులచే పూజా కార్యక్రమం ఆలయ అర్చకులు రెంటాల సతీష్ శర్మ గారిచే జరిపించడమైనది. ఈ కార్యక్రమంలో శిరిడి సాయి, సమాజం సెక్రెటరీ ఓరుగంటి నాగేశ్వరరావు కోశాధికారి తోదుపునూరి శేఖర్ జాయింట్ సెక్రెటరీ ఆకుల రాము సాయి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై కేసీఆర్ దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా



**టి మీడియా, డిసెంబర్ 25,హైదరాబాద్:**
నల్లగొండ జిల్లాలో జరిగిన వేరు వేరు రోడ్డు ప్రమాదాల దుర్ఘటనలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందించారు. వేర్వేరు ప్రమాదాల్లో ఏడుగురు మరణించారు. కాగా.. ఈ రోడ్డు ప్రమాదాలపై కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాల్లో పలువురు మృత్యువాత పడటంపై తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని, మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని కేసీఆర్ కోరారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి ఉత్తమ్



**టి మీడియా, డిసెంబర్ 25, హుజూర్ నగర్ రూరల్ :**
హుజూర్ నగర్ నియోజకవర్గంలోని 100 ఏళ్ల చరిత్ర గల మఠంపల్లి చర్చిలో అర్ధరాత్రి మిడ్ నైట్ మాస్ క్రిస్మస్ ప్రార్థనలకు నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు.. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈ చారిత్రక చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. తాను గతంలో మంత్రిగా ఉన్న సమయంలో క్రిస్టియన్ కమ్యూనిటీ భవనాన్ని, అనేక క్రైస్తవ శ్మశాన వాటికలను నిర్మించిన విషయం గుర్తు చేశారు. తన నియోజకవర్గంలోని క్రైస్తవుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు.

## ఎంపీ నిధులతో కొనసాగుతున్న అభివృద్ధి పనులు



**టి మీడియా, డిసెంబర్ 25, హుజూర్ నగర్ :**
నల్లగొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి తన ఎంపీ నిధుల నుంచి మంజూరు చేసిన వాటితో, 3 వ వార్డులో పలు అభివృద్ధి పనులను 3 వార్డ్ కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి కొన సాగించారు.ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉత్తమ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో పలు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఇంకా జరగాల్సిన పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. వారి తో పాటు 25 వార్డ్ కాంటెస్ట్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సులువ చందు,గంజి శివ, కాంట్రాక్టర్ వేముల వెంకన్న లు పాల్గొన్నారు.

## ఘనంగా వాజేపేయి జయంతి

- బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చురాము



**టీ మీడియా, డిసెంబర్ 25, వనపర్తి బ్యూరో :**
బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చురాము ఆధ్వర్యంలో వాజ్పేయి 99వ జయంతి సందర్భంగా వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.కరోనా మొదలవుతుంది కాబట్టి డాక్టర్ కి కరోనా పట్ల తగు చర్యలు తీసుకోవాలని కార్యక్రమం చేయడం జరిగింది.వాజ్పేయి జనసంఘ్ లో పనిచేసి బిజెపిని భారత దేశంలో బలోపేతం చేసిన రెండుసార్లు ఏకగ్రీవంగా ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు. ఇప్పుడు 300 సీట్ల వరకు ఎదిగింది 19 రాష్ట్రాల్లో ఈరోజు బిజెపి పాలిస్తుంది. ఆయన నేతృత్వంలో బడుగు బలహీనవర్గాలకు అంత్యోదయ కార్డులు ఫోర్ వే లైన్ మరుగుదొడ్లకు 8 వేల రూపాయలు కార్గిల్ యుద్ధంలో ప్రత్యర్థుల వెన్నులో మనకు పుట్టించడం జరిగింది పోక్ రా న్ అను పరీక్షలు ఇంకా ఎన్నో కార్యక్రమాలు వారి ఆధ్వర్యంలో చేసి దేశాన్ని అగ్ర అగ్రస్థానం వైపు పయనించే దిశగా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బంగారయ్య ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట్ రెడ్డి, ఓబిసి రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం, వనపర్తి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి నారాయణ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సీతారాములు, సుమిత్రమ్మ, బుడ్డన్న, కుమారస్వామి, మోహన్ సాగర్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి, సుగూరు రాములు, రాయన్న సాగర్, పీఎం రాము, సుబ్రహ్మణ్యం, పికిలి బాలరాజు, సుబ్రహ్మణ్యం, పికిలి వెంకట్, బొడ్డుపల్లి వెంకట్, కొండన్న, నరసింహ పాల్గొనడం జరిగింది.

## మాజీ ప్రధాని భారతరత్న ఏబి వాజ్పేయ్ జన్మదిన వేడుకలు



**టీ మీడియా, డిసెంబర్ 25, చింతూరు :**
అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండ లంలోని పెద్ద సీతనపల్లి గ్రామంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భారతరత్న ఏబి వాజ్ పేయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాజ్పేయి చిత్రపట%శీ% ముందు పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వాజ్పేయి దేశానికి సేవలను కొనియాడారు. అనంతరం ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు డి వి ఎస్ ఎస్ రమణారెడ్డి (చిట్టిబాబు) ఆధ్వర్యంలో పెద్ద సీతనపల్లి గ్రామంలో 30 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సవలం వీర్రాజు, కారం ముత్తయ్య, సవల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ లో పొగమంచు

- గన్నవరంలో విమానాలు అత్యవసర ల్యాండింగ్ ..

**టి మీడియా, డిసెంబర్ 25,గన్నవరం:**
పొగమంచు కారణంగా వాతావరణం అనుకూలించకపోవటంతో గన్నవరం ఎయిర్‌పోర్టులో మూడు విమానాలు అత్యవసర ల్యాండింగ్ అయ్యాయి. ఛత్తీస్‌గడ్ నుంచి హైదరాబాద్, గోవా నుంచి హైదరాబాద్, తిరువనంతపురం నుంచి హైదరాబాద్‌కు రావల్సిన విమానాలను అత్యవసరంగా గన్నవరం ఎయిర్‌పోర్టులో ల్యాండింగ్ చేశారు. ఒక్కో విమానంలో సుమారు 150 మంది ప్రయాణికులు ఉన్నారు. బెంగుళూరుకు మరికొన్ని విమానాలు మళ్లింపు ఢిల్లీ, హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్టులను పొగమంచు కమ్మేసింది. దీంతో పలు విమానాలకు రాకపోకలకు అంతరాయం కలిగింది. పొగమంచు వల్ల వాతావరణం అనుకూలించికపోవడంతో ?పలు విమానాలను దారి మళ్లించారు. ఉదయం 07:35 గంటలకు మస్కట్ నుంచి శంషాబాద్ రావాల్సిన ఒమాన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని బెంగళూరుకు దారి మళ్లించారు. ఉదయం 8:05 గంటలకు రియాద్ నుంచి రావలసిన విమానం, ఉదయం 9:10 గంటలకు జెడ్డా నుండి రావాల్సిన విమానాలను బెంగళూరుకు దారి మళ్లించారు. పలు విమానాలు బెంగళూరు, నాగపూర్‌కు దారి మళ్లించినట్లు అధికారులు తెలిపారు.